# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి : 02 సంచిక : 88 బుధవారం 16-10-2024 పేజీలు : 12 వెల : 3

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# దేశ రక్షణలో రాజీ లేదు...

- సీఎం రేవంత్ రెడ్డి
- ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం.. కేంద్రం వెంటే ఉంటాం: రాజ్‌నాథ్‌కు రేవంత్ రెడ్డి హామీ
- వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం
- దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదని సూచన
- పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో కేంద్రంతో కలిసే ఉంటామన్న సీఎం

**వికారాబాద్ :** దేశ రక్షణ విషయంలో రాజీపడబోమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రక్షణ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందన్నారు . వికారాబాద్ జిల్లా దామగుం డం అటవీ ప్రాంతంలో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) నేవీ రాడర్ స్టేషన్ కు కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలసి రేవంత్ నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాడార్ ఏర్పాటు తెలంగాణ రాష్ట్రానికి ఇది మరో ముందడుగన్నారు. డిఫెన్స్ సంస్థలకు వ్యూహాత్మకంగా హైదరాబాద్ సిటీ సేఫ్ ప్లేస్ అన్నారు. దామగుండంపై చాలా మంది వివాదాలు చేయాలని చూశారన్నారు . దామగుండం రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఎవరికీ నష్టం లేదన్నారు. తమిళనాడులో34 ఏళ్లుగా రాడార్ స్టేసన్ ఉన్నా ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలన్నారు రేవంత్.





దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుతులు ఇచ్చామన్నారు రేవంత్. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయబోమని, అన్నారు.. ఈ విషయంలో కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు ఆలోచించాలన్నారు. రాడార్ స్టేషన్ నిర్మాణంలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు రేవంత్. దేశభద్రత చాలా ముఖ్యమని . రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని ఆరోపణలు సృష్టిస్తున్నారని విమర్శించారు రేవంత్.

ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, కేంద్రమంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.

దేశ రక్షణ విషయంలో మేం రాజకీయాలు చేయం... చేయనివ్వమని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... ఈ రాడార్ కేంద్రం ద్వారా దేశ రక్షణ రంగం విషయంలో కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందన్నారు.

దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని వెల్లడించారు. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా అత్యంత వ్యూహాత్మక ప్రాంతమన్నారు. కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశ భద్రత, రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే దేశ భద్రత విషయంలో రాజకీయాలు ఏమాత్రం సరికాదన్నారు.

ఈ ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదనే ఈ ప్రాజెక్టును కొనసాగించేందుకు తాము ముందుకు వచ్చామన్నారు. దేశ భద్రతకు హైదరాబాద్ చాలా కీలకమైన ప్రాంతమన్నారు. ఈ విషయంలో తాము ఎప్పుడూ కేంద్రం వెంటే ఉంటామని స్పష్టం చేశారు. మన పార్టీలు వేరు... సిద్ధాంతాలు వేరు కావొచ్చు... కానీ దేశ భద్రత, రక్షణ విషయంలో మాత్రం ఎప్పుడూ మీతో కలిసే ఉంటామని రాజ్‌నాథ్ సింగ్‌ను ఉద్దేశించి చెప్పారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్టుల్లో తమ ప్రభుత్వం అండగా

మిగతా 2లో

# దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం : రాజ్ నాథ్ సింగ్

- రాడార్ కేంద్రానికి రేవంత్ రెడ్డి సహకరించారు : రాజ్‌నాథ్ సింగ్ అభినందన
- సీఎంతో కలిసి వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన
- పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచన
- కమ్యూనికేషన్‌లో పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చామన్న కేంద్రమంత్రి

**వికారాబాద్ : దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర అతికీలమని అన్నారు దేశ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ .. వికారాబాద్ జిల్లా దామగుం డం అటవీ ప్రాంతంలో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) నేవీ రాడర్ స్టేషన్ కు రేవంత్ తో కలసి కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) స్టేషన్కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. దీనికి సీఎం రేవంత్రెడ్డి అన్నివిధాలా అండగా నిలిచారంటూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.**



దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ఉండాలని అన్నారు.. రాడార్ ఏర్పాటుపై వివాదాలు రేకెత్తించవద్దని తెలంగాణలోని విపక్ష పార్టీలకు ఆయన పిలుపు ఇచ్చారు.

"పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలి. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్కు గొప్ప పేరుంది. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారింది. భద్రత విషయంలో వీఎల్ఎఫ్ స్టేషన్ చాలా ముఖ్యమైనది. కమ్యూనికేషన్కు ఈ కమాండ్ సెంటర్ ప్రముఖపాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నారు.వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరించారని, అందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నానని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ రాడార్ స్టేషన్‌కు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. అబ్దుల్ కలాం జయంతి రోజున ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకు ఆనందంగా ఉందన్నారు.

దేశ భద్రతకు వీఎల్ఎఫ్ స్టేషన్ కీలకమని, కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశ రక్షణకు ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

**పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం**

కమ్యూనికేషన్ రంగంలో మనం పావురాలు, గుర్రాల దశ నుంచి ఇక్కడి వరకు వచ్చామన్నారు. తపాలా వ్యవస్థను అనేక ఏళ్ళు వినియోగించుకున్నామని కేంద్రమంత్రి అన్నారు. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగమని, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి చేరుతోందన్నారు. సమాచార విప్లవం ఈరోజు దేశాలన్నింటినీ దగ్గర చేస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో సమాచార విప్లవం కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. ఇంట్లో కూర్చొని అనేక కోర్సులు

మిగతా 2లో

# ఏనుగుల దాడిలో రైతు మరణం బాధాకరం

**- పవన్ కల్యాణ్ ..**



పీలేరు - అన్నమయ్య జిల్లా పీలేరు సమీపంలోని బందార్లపల్లెలో. ఏనుగుల వల్ల రైతు దుర్మరణం చెందటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఏనుగుల సంచారం వల్ల రాజారెడ్డి అనే రైతు దుర్మరణం పాలైన ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో నేడు చర్చించారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని అటవీ శాఖ అధికారులు పరామర్శించి భరోసా ఇవ్వాలని ఆదేశించారు. మృతుని కుటుంబానికి అందాల్సిన నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ అందించే కుంకీ ఏనుగులు వీలైనంత త్వరగా మన రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు. పీలేరు సమీపంలోని బందార్లపల్లెలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది..

అటవీప్రాంతం నుంచి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఏనుగులు గుంపు విధ్వంసం సృష్టించాయి.. దేవళంపేట, అయ్యావాండ్లపల్లె, ఎర్రపాపిరెడ్డి పల్లెలో ఏనుగుల గుంపు పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి.. వరి పంటను తొక్కి నాశనం చేశాయి ఏనుగులు.. ఇక, ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి చెందాడు.. పుంగనూరు నుండి పీలేరు వైపునకు వెళ్తున్న ఏనుగుల గుంపు.. పీలేరు సమీపంలో ఇందిరమ్మ కాలనీ వద్ద మామిడి తోటలోకి చొరబడ్డాయి.. ఏకంగా 15 ఏనుగులు

మిగతా 2లో

# గ్రూప్ 1కు పరీక్షకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..




**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్-1కు పరీక్షకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రూప్-1 ప్రిలిమ్స్‌పై దాఖలైన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. కాగా, సోమవారం నుంచి ఆన్ లైన్ లో హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ వివరాలు ఎంటర్ చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మెయిన్స్‌కు మొత్తం 31,382 మంది అర్హత సాధించారు. ఇందులో జనరల్ ఇంగ్లిష్ సహా మొత్తం 7 పేపర్లు ఉంటాయి. ఇంగ్లిష్ తప్ప అన్ని పేపర్లను తె లుగు, ఉర్దూ, ఇంగ్లిష్‌లో రాయవచ్చు. ఈనెల 27 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 563 గ్రూప్ 1 ఖాళీల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు.

# వెనక్కి తగ్గని ఐఎఎస్‌లు..



**హైదరాబాద్ :** రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ. వాణీప్రసాద్, డి. రొనాల్డ్స్, జి.సృజనలు క్యాట్ లో ఎదురు దెబ్బ తగిలింది.. ముందుగా నిర్దేశించిన ప్రకారం తమకు కేటాయించిన రాష్టాలకు వెళ్లి విధులలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది.. తెలంగాణకు చెందిన నలుగురు,ఎపికి చెందిన ఒక ఐఎఎస్ అధికారి డీవోపీటీ ఆదేశాలను నిలుపుదల చేయాలని కోరుతూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. పిటిషనర్ల తరుపున క్యాట్ ముందు తమ వాదనలు వినిపించారు.. అనంతరం వారి పిటిషన్ లు కొట్టివేస్తూ,టివోపిటీ ఆదేశాలను పాటించాల్సిందేనని,దీనిపై ఎటువంటి మినహాయింపులు లేవని క్యాట్ తుదితీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై ఈ అయిదుగురు ఐఎఎస్ లు హైకోర్టును అశ్రయించనున్నారు.. ఈ మేరకు రేపు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయనున్నారు.. డివోపిటి ఆదేశాల ప్రకారం ఈ అయిదుగురు రేపే తమకు కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లవలసి ఉంది.. చివరి ప్రయత్నంగా హైకోర్టు మెట్టు ఎక్కనున్నారు..

# బాల నేరస్థుల్లో పరివర్తన తీసుకొస్తాం

**- మంత్రి సీతక్క**



**హైదరాబాద్ :** బాల నేరస్థుల్లో పరివర్తన తీసుకొస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ సైదాబాద్‌లోని రాష్ట్ర జ్యువినైల్ హోంలో విద్యార్థుల విలు విద్య ప్రదర్శన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జువినైల్ హోమ్ అంటేనే పరివర్తన కేంద్రమనే అర్థం వస్తుందన్నారు. ఇక్కడి నుంచి మంచి లక్షణాలతో బయటకు వెళ్ళాలని, అంతేకాకుండా ఎదుటి వారిని గౌరవించి, ప్రేమించి, అభిమానించాలని సూచించారు. సమాజంలో చక్కగా మెలుగుతూ, చిన్న పొరపాటు కూడా చేయకూడదని హితబోధ చేశారు.

జువినైల్ హోంలో ఉన్నన్ని రోజులు శిక్షా కాలం కాదని, శిక్షణా సమయమన్నారు. జ్యువినైల్ హోం నుంచి విడుదలైన తర్వాత తల్లిదండ్రుల వద్దకు క్షేమంగా చేరుకోవాలని మంత్రి సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లో జ్యువినైల్ హోంకు రావాల్సి వచ్చిందో, ఆ పరిస్థితుల ప్రభావం మళ్లి జీవితంలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని మంత్రి కోరారు.

ఈ అబ్జర్వేషన్ హోం మీకు కచ్చితంగా అండగా ఉంటుందని, మానసికంగా బలోపేతమై సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని

మిగతా 2లో

# మరో రెండు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా

- జారండ్, మహారాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు
- మహారాష్ట్రలో ఠాక్రే శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్ కూటమి
- ఝూరండ్ లో అధికార పార్టీతో బిజెపి ఢీ



2

# ఈ ఘటన చాలా బాధాకరం -హెూంమంత్రి హెూంమంత్రి అనిత

- ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచారం - ఈ కేసులో నిందితులను 48 గంటల్లోనే పట్టుకున్నామని వెల్లడి
- నేరాలు చేసినవాళ్లు తప్పించుకోకుండా చర్యలు ఉంటాయని వ్యాఖ్య

2లో



# భారత్ పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న కెనడా!



2

# దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం : రాజ్ నాథ్ సింగ్

నేర్చుకుంటున్నారని తెలిపారు.

**రాడార్ స్టేషన్ కోసం 2,900 ఎకరాల భూమి అప్పగింత**

ఇది భారత నౌకాదళానికి సంబంధించిన వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) రాడార్ స్టేషన్. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో శంకుస్థాపన చేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం ఇక్కడి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం ఆరు నెలల క్రితం విశాఖపట్నం కేంద్రంగా పని చేస్తోన్న ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు అప్పగించింది. ఇక్కడ రాడార్ స్టేషన్‌తో పాటు టౌన్ షిప్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో స్కూల్స్, హాస్పిటల్స్, బ్యాంకు, మార్కెట్ తదితర సదుపాయాలు ఉండనున్నాయి. ఈ టౌన్ షిప్‌లో 3,000 మంది వరకు నివసించే అవకాశం ఉంటుంది. ఉద్యోగులు, సిబ్బంది 600 మందికి పైగా ఉంటారు. ఈ వీఎల్ఎఫ్ కేంద్రాన్ని 2027 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఏనుగుల దాడిలో రైతు మరణం బాధాకరం

గుంపు మామితోటలను ధ్వంసం చేసింది.. అయితే, మామిడి తోపు యజమాని రాజారెడ్డిని ఏనుగులు తొక్కి చంపేశాయి. దీంతో, ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.. మరోవైపు ఏనుగుల గుంపు సృష్టించిన విధ్వంసంపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు రైతులు.. ఇక, ఆ ఏనుగులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించారు ఫారెస్ట్ అధికారులు. కాగా, ఇప్పటికే ఏనుగుల సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిసారించిన విషయం విదితమే.. దీనిపై ఏపీ-కర్ణాటక మధ్య ఒప్పందాలు కూడా జరిగాయి.

# ఈ ఘటన చాలా బాధాకరం -హోంమంత్రి హోంమంత్రి అనిత

**అమరావతి:** ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై జరిగిన అత్యాచార ఘటన బాధాకరమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ కేసులో టెక్నాలజీని ఉపయోగించి నిందితులను 48 గంటల్లోనే పట్టుకున్నామని తెలిపారు. ఇక పట్టుబడ్డ నిందితుల్లో ముగ్గురు మైనర్లు కాగా, మరో నిందితుడిపై 32 కేసులు ఉన్నాయని చెప్పారు. ఈ కేసును స్పెషల్ కోర్టుకు అప్పగిస్తామన్న మంత్రి... నిందితులకు సాధ్యమైనంత త్వరగా శిక్షపడేలా చేస్తామన్నారు. మహిళల భద్రత విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి అనిత స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎవరు నేరాలకు పాల్పడినా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. నేరాలు చేసినవాళ్లు తప్పించుకోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలు తగ్గిండచడమే తమ ప్రాధాన్యమని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

అలాగే, అన్ని ప్రార్థనాలయాల దగ్గర కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో రాజీపడదని పేర్కొన్నారు. మహిళల భద్రత విషయంలో ఏ చిన్న ఘటన జరిగినా సరే సీఎం స్వయంగా ఆరా తీస్తున్నారని తెలిపారు. ఇలాంటి కేసుల్లో జాప్యం లేకుండా స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

కాగా, మహిళలపై నేరాలు చేసేవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అత్తాకోడళ్లపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై సోమవారం డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలని ఆదేశించారు. ఆ దిశగా, హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామన్నారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు కచ్చితంగా, వేగంగా శిక్ష పడేలా దర్యాప్తు సాగాలని సూచించారు.

# దేశ రక్షణలో రాజీ లేదు...

ఉంటుందన్నారు. నేవీ కాలేజీలో 25 శాతం సీట్లు స్థానికులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం**

రాడార్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు సంబంధించి జీవోలు ఇచ్చారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడటం సరికాదన్నారు.

నేవీ రాడర్ కేంద్రానికి సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీఆర్ఎస్ దేశ సమగ్రత, భద్రతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనుకుంటుందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ రాడార్ కేంద్రంతో తెలంగాణకు మరింత పేరు వస్తుందన్నారు. కాగా, రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల నేరస్థుల్లో పరివర్తన తీసుకొస్తాం : మంత్రి సీతక్క

పిలుపునిచ్చారు. బాల నేరస్థుల సంక్షేమం దృష్ట్యా జ్యువినైల్ హోంలో లైబ్రరీ, యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇందుకు స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలు అందుబాటులో ఉంచుతామన్నారు.తల్లిదండ్రులు మిమ్మల్ని చూసి గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. జాతిపిత గాంధీజీ బోధనలు అనుసరించి సోదర భావంతో మెలగాలని కోరారు. మానసికంగా, శారీరకంగా ఎదిగి మీ సృజనాత్మకతకు పదును పెట్టాలన్నారు. ఇందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందన్నారు. జ్యువినైల్ హోంలో సిబ్బంది మానవతా దృక్పథంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ స్పెషల్ అబ్జర్వేషన్ హోంలో 72 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి విద్యా, వృత్తిపరమైన కోర్సులతో సహా టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నామన్నారు. మరిన్ని అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లి దండ్రి అనే భరోసా ఇస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

పిల్లల్లో ప్రతిభను వెలికి తీసి, అన్ని విధాలుగా వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఆర్చర్ విద్యను ప్రదర్శించిన విద్యార్థుల గురి పట్ల మంత్ర ముగ్ధురాలైన మంత్రి సీతక్క బాణాన్ని స్వయంగా సంధించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# మరో రెండు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా

**జారండ్ :** మహారాష్ట్ర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక మీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల షెడ్యూల్‌ను వెలువరించింది.. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 26వ తేదీతో ముగుస్తుంది. ఇక, జారండ్ అసెంబ్లీ పదవీకాలం జనవరి 5, 2025తో ముగియనుంది.

మహారాష్ట్రలో 288 సీట్లు ఉండగా, జారండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహరాష్ట్ర అసెంబ్లీకి ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తుండగా, జారండ్ లో రెండు దశలలో ఎన్నికలు జరగనున్నాయి.. మహారాష్ట్రలో నామినేషన్ ప్రక్రియ ఈ నెల 22న ప్రారంభం కానుంది.. పోలింగ్ నిర్వహిస్తుండగా, కౌంటింగ్ నవంబర్ 23న జరపనున్నారు.ఇక జారండ్ లో పోలింగ్ నవంబర్ 13, 20 తేదీలలో జరగనుండగా, కౌంటింగ్ నవంబర్ 23న చేపడతారు. అయితే, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ అధికార మహాయుతి కూటమి శివసేన (షిండే), ఎన్‌సీపీ (అజిత్ పవార్)తో పాటు శివసేన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమి మధ్య ద్విముఖ పోరు సాగుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్, ఠాక్రే శివసేన వర్గంతో సీట్ల సర్దుబాటు చర్చలు జరగుతున్నాయి.

దీనిలో భాగంగా ముంబయిలో శివసేన 13 చోట్ల, కాంగ్రెస్ ఏడు చోట్ల, ఎన్ సిపి ఒక స్థానంలో పోటీ చేయనున్నాయి.. మిగిలిన స్థానాలకు ఈ పార్టీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

అలాగే, జారండ్‌లో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), ఆల్ జారండ్ స్టూడెంట్స్ యూనియన్ తో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ )కి వ్యతిరేకంగా భారత కూటమిలో భాగమైన అధికార పార్టీ జారండ్ ముక్తి మోర్చా పోటీ పడుతుంది. కాగా, ఈ రెండు రాష్ట్రాలకు నవంబర్ లో ఎన్నికలు జరగనున్నాయి.

**మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

మొత్తం స్థానాలు - 288
నోటిఫికేషన్ - అక్టోబర్ 22
నామినేషన్స్ స్వీకరణ - అక్టోబర్ 22
నామినేషన్స్ ఆఖరి తేది అక్టోబర్ 29
ఉపసంహరణ - నవంబర్ 4
పోలింగ్ - నవంబర్ 20
కౌంటింగ్ - నవంబర్ 23

**జారండ్ ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

రెండు దశలలో పోలింగ్
మొత్తం స్థానాలు 81

**ఫస్ట్ ఫేజ్ ఎన్నికలు**

నోటిపికేషన్ - అక్టోబర్ 18
నామినేషఫన్ - అక్టోబర్ 18
నామినేషన్స్ కు ఆఖరి రోజు - అక్టోబర్ 25
ఉప సంహరణ - అక్టోబర్ 30
పోలింగ్ - నవంబర్ 13
కౌంటింగ్ - నవంబర్ 23

**జారండ్ ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

రెండు దశలలో పోలింగ్
మొత్తం స్థానాలు 81
రెండో ఫేజ్ ఎన్నికలు
నోటిపికేషన్ - అక్టోబర్ 22
నామినేషఫన్ - అక్టోబర్ 22
నామినేషన్స్ కు ఆఖరి రోజు - అక్టోబర్ 29
ఉప సంహరణ - నవంబర్ 1
పోలింగ్ - నవంబర్ 20
కౌంటింగ్ - నవంబర్ 23

# క్యాట్'లో 'ఐఏఎస్'లకు దక్కని ఊరట ఎపికి వెళ్లాల్సిందే

ఢిల్లీ: రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ. వాణీప్రసాద్, డి. రొనాల్డ్స్, జి.సృజనలు క్యాట్ లో ఎదురు దెబ్బ తగిలింది.. ముందుగా నిర్దేశించిన ప్రకారం తమకు కేటాయించిన రాష్టాలకు వెళ్లి విధులలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది..తెలంగాణకు చెందిన నలుగురు,ఎపికి చెందిన ఒక ఐఎఎస్ అధికారిడీవోపీటీ ఆదేశాలను నిలుపుదల చేయాలని కోరుతూకేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్నై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం."ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్లైన్స్లో ఉందా?" అని క్యాట్ ప్రశ్నించింది.వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రాస్లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.పిటిషనర్ల తరుపున క్యాట్ ముందు తమ వాదనలు వినిపించారు.. అనంతరం వారి పిటిషన్ లు కొట్టివేస్తూ,టివోపిటీ ఆదేశాలను పాటించాల్సిందేనని,దీనిపై ఎటువంటి మినహాయింపులు లేవని క్యాట్ తుదితీర్పు ఇచ్చింది.

# అండర్ వరల్డ్‌కి నయా దావూద్.. ఫైనాన్స్ క్యాపిటల్‌ని గడగడలాడిస్తున్న ఈ కిల్లర్ ఎవరు?



ముంబై అండర్ వరల్డ్ మళ్లీ యాక్టీవ్ అయింది. గతంలో ముంబై చీకటి సామ్రాజ్యాన్ని లీడ్ చేసిన డీ-కంపెనీ దాదాపు ఫేడవుటైపోవడంతో ఇప్పుడు కొత్త గ్యాంగ్ ఎంటరైంది.ముంబై అండర్ వరల్డ్ మళ్లీ యాక్టీవ్ అయింది. గతంలో ముంబై చీకటి సామ్రాజ్యాన్ని లీడ్ చేసిన డీ-కంపెనీ దాదాపు ఫేడవుటైపోవడంతో ఇప్పుడు కొత్త గ్యాంగ్ ఎంటరైంది. అండర్ వరల్డ్‌కి నయా దావూద్ వచ్చాడు. అతను ఉండేది జైల్లో.. కానీ జరిగే హత్యలు జరిగిపోతుంటాయి. కటకటాల్లో ఉండే ఏడు దేశాల్లో నెట్‌వర్క్ మెయింటేన్ చేస్తున్నాడు. ఫైనాన్స్ క్యాపిటల్‌ని గడగడలాడిస్తున్న ఈ కిల్లర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు..? దావూద్‌ని రీప్లేస్ చేయాలనుకుంటున్నాడా..? అతని హిట్ లీస్ట్‌లో ఇంకా ఎవరున్నారు..? ఇదే ఇప్పుడు పోలీసులను ముచ్చెమటలు పట్టిస్తోంది.గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్.. ఉత్తర భారతాన్ని వణికిస్తున్న కొత్త కటౌట్ ఇది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. గత కొన్నేళ్లుగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. దేశంలో తీవ్ర అశాంతిని నెలకొల్పుతుండటంతో మరోసారి నైటీస్‌లో దేశాన్ని వణికించిన అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం గుర్తుకు వస్తున్నాడు. దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ-కంపెనీతో ఎన్ఐఏ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను పోల్చింది. చిన్న చిన్న నేరాలతో నెట్‌వర్క్‌ను విస్తరించిన దావూద్ ఇబ్రహీం లాగే లారెన్స్ బిష్ణోయ్ కూడా ఉగ్రవాద సిండికేట్‌గా పనిచేస్తున్నట్లు ఎన్ఐఏ అనుమానం. డ్రగ్స్ అక్రమ రవాణా, టార్గెట్ కిల్లింగ్స్, దోపిడీ రాకెట్ల ద్వారా దావూద్ ఇబ్రహీం తన నెట్‌వర్క్‌ను విస్తరించి.. ఆ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులతో కలిసి డీ-కంపెనీని ఏర్పాటు చేశాడు. ఇక అదే రకంగా చిన్న చిన్న నేరాలతో మొదలైన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. ప్రస్తుతం ఉత్తర భారతదేశాన్ని శాసిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పంజాబ్‌కు చెందిన 31 ఏళ్ల లారెన్స్ ప్రస్తుతం సబర్మతి జైల్లో ఉన్నా, తన గ్యాంగ్‌ను నిరాటంకంగా నిర్వహిస్తున్నాడు. కటకటాల వెనక నుంచే తన ముఠాను ఆపరేట్ చేస్తున్నాడు. పొలిటీషియన్లనే కాదు.. బాలీవుడ్‌ను సైతం ఒంటిచేత్తో వణికిస్తున్న నేరగాడు. ఇంటర్మీడియట్ చదివి.. పంజాబ్ యూనివర్సిటీ డీఏవీ కాలేజీలో చేరి.. అక్కడే నేషనల్ రేంజ్ అథ్లెట్‌గా.. స్టూడెంట్ లీడర్‌గా ఎదిగాడు. లా పూర్తి చేశాక గోల్డీ బ్రార్ అనే గ్యాంగ్‌స్టర్‌తో పరిచయం పెంచుకుని, సంఘ వ్యతిరేక శక్తిగా మారాడు. గ్యాంగ్‌వార్‌లో భాగంగా అతడి ప్రియురాలు సజీవదహనం కావడంతో.. అక్కడినుంచి ఇంకా హార్డ్‌కోర్ క్రిమినల్‌గా మారాడు. లారెన్స్ శాకాహారి. తినేది వెజ్ అయినా.. మనుషుల్ని మాత్రం మటన్ కొట్టినట్టు కొట్టి చంపేస్తున్నాడు.2018లో బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర పన్ని.. జాతీయ స్థాయి వార్తలకెక్కాడు బిష్ణోయ్. ఏడు దేశాల్లో నెట్‌వర్క్ నడుపుతున్నాడు. ప్రస్తుతం బిష్ణోయ్ గ్యాంగ్‌లో అనేక ప్రొఫెషనల్ షూటర్లు ఉన్నారు. వీరి నెట్‌వర్క్ పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో విస్తరించింది. లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీలోని గ్యాంగ్‌స్టర్లు ఇంకా కాచుకు కూర్చోవడంతో, అతడిని వివిధ కేసుల్లో కోర్టుకు తరలించడం కూడా పోలీసులకు కత్తిమీద సాముగా మారింది.గతంలో దావూద్‌ను నిర్లక్ష్యం చేసి వదిలివేయడంతో అంతర్జాతీయ ఉగ్రవాదిగా మారాడు. ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్‌ను పట్టుకొని.. జైల్లో పెట్టినా.. బ్యారక్‌ల్లో అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని గ్యాంగ్‌కు పక్కా స్కెచ్‌తో మెసేజ్‌లు చేరుతున్నాయి. జైల్లో ఉన్నా.. అతను ఓ మాజీ మంత్రిని.. అత్యంత కీలక నేతను హత్య చేయించగలిగాడంటే.. చిన్న విషయం కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతం ముంబైలో ఖాళీగా ఉన్న మాఫియా రాజ్యాన్ని ఆక్రమించడానికి ఇతడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం..!

# 'ఇది ముమ్మాటికీ కుట్రే..' ప్రొఫెసర్ సాయిబాబా మృతికి మావోయిస్టుల సంతాపం

హైదరాబాద్: మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతిపై మావోయిస్టు పార్టీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో మంగళవారం ( అక్టోబర్ 15) ఓ లేఖను విడుదల చేశారు. ప్రొఫెసర్ సాయిబాబాను అక్రమంగా పదేళ్లు జైల్లో పెట్టి హింసించారని ఆ లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల హక్కులను పరిరక్షించడానికి, ప్రజల తరపున గొంతెత్తిన సాయిబాబాను బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యమే పథకం ప్రకారం హత్య చేసింది. బడుగు బలహీన వర్గాల గొంతును ప్రొఫెసర్ సాయిబాబా వినిపించారు. ఢిల్లీ ప్రొఫెసర్‌గా కొనసాగుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో సాయిబాబా కీలక పాత్ర పోషించారు. 1997 డిసెంబర్‌లో ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం (ఎఐపిఆర్ఎఫ్ ) ఆధ్వర్యంలో ప్రజాస్వామిక తెలంగాణ కోసం 2 రోజుల సదస్సు జరిగింది. ఈ సభలోనే వరంగల్ డిక్లరేషన్ జరిగింది. ఆ సదస్సుకు జీఎన్ సాయిబాబా నాయకత్వం వహించారు. ఏఐపిఆర్ఎఫ్‌లో కొనసాగుతూ ప్రజల ప్రాథమిక హక్కుల పరి రక్షణకై ఆయన పోరాడారు.ఫోరం ఎగైనెస్ట్ వార్ ఇన్ పీపుల్స్ వేదికలో క్రియాశీలంగా పని చేస్తూనే.. సామ్రాజ్యవాదుల, కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం దేశ సంపదను, ప్రకృతి వనరులను కొల్లగొట్టడానికి ఆదివాసీలపై సల్వాజుడుం, గ్రీన్ హంట్ పేర్లతో సాగుతున్న పాశవిక దాడులను ఖండించారు. దేశంలో పాశవికంగా కొనసాగుతున్న రాజ్య హింసను ప్రపంచానికి తెలియజేశారు. ప్రజాస్వామిక బద్ధంగా ప్రశ్నించడం, ప్రశ్నించే శక్తులను తయారు చేయడం నేరంగా భావించిన ప్రభుత్వం కుట్ర పూరితంగా, మానవ హక్కులను ఉల్లంఘిస్తూ పెగాసస్ వంటి మాల్వేర్ సాఫ్ట్ వేర్ల ద్వారా జీఎస్ సాయిబాబా కంప్యూటర్‌లో చొరబడింది. అందులో మావోయిస్టు సాహిత్యాన్ని చొప్పించి, మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నాడని నిందారోపణ చేసి రాజ్యాంగ విరుద్ధ చట్టాలను అక్రమంగా ఆయనపై మోపారు. ఇక నిర్దోషిని, 90 శాతం అంగవైకల్యంతో కదల్లేని స్థితిలో వీల్ చైర్‌కి మాత్రమే పరిమితమైన జీఎన్ సాయిబాబాను అన్యాయంగా పదేళ్లు ఒంటరిగా అండా సెల్‌లో నిర్బంధించారు.

# భారత్ పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న కెనడా!

**ఒట్టావా:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురైనప్పటి నుంచి కెనడా భారత్ తో పేచీకి దిగుతోంది. తాజాగా భారత్ పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోందని తెలుస్తోంది. కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ భావం కలిగేలా వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత్ హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినబోతున్నాయి.

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ సహకరించడంలేదని ఆరోపించారు. ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయం కూడా తీసుకుంది. అంతేకాక తాజాగా గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో కలిసి భారత ఏజెంట్లు ఖలిస్థానీ అనుకూలురను లక్ష్యం చేసుకుంటున్నారని, కెనడా భూభాగంలో పనిచేస్తున్నారని ఆరోపించింది. కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ భారత్ ను రెచ్చగొట్టేలా మాట్లాడ్డమేకాక ఆంక్షల ప్రస్తావన కూడా తెచ్చారు.

# ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం.. ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదు: సీఈసీ

ఈవీఎంల ట్యాంపరింగ్, ఎగ్జిట్ పోల్స్, ఎర్లీ ట్రెండ్స్ పై సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణల నేపథ్యంలో .. రాజీవ్ కుమార్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితం అంటూ పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని.. కాంగ్రెస్ నేతల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు.%మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలవేళ ఈవీఎం (%జుఎవీ%) లపై దుమారం మొదైలంది.. హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తంచేస్తోంది. బ్యాలెట్ ఎన్నికల కోసం పట్టుబట్టాలంటూ కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.. అయితే.. ఈవీఎం లపై అనుమానాలను కొట్టిపారేసిన సీఈసీ రాజీవ్‌కుమార్.. కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. మహారాష్ట్ర, జార□ండ్, దేశవ్యాప్తంగా ఉప ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్.. తమపై నిందలు అర్థరహితం అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల ట్యాంపరింగ్, ఎగ్జిట్ పోల్స్‌పై సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదని.. ఎగ్జిట్‌పోల్స్ కేవలం అంచనాలు మాత్రమేనంటూ సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రజలను గందరగోళ పరుస్తున్నాయని.. వీటిలో ఎన్నికల సంఘం ప్రమేయం ఉండదంటూ స్పష్టంచేశారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటనలో స్వీయనియంత్రణ అవసరమన్న సీఈసీ.. ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితమన్నారు. ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనని.. సీఈసీ మండిపడ్డర్నా. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని.. 6 నెలల ముందే ఈవీఎం మిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే %జుఎవీ%లు ఉపయోగిస్తామని సీఈసీ పేర్కొన్నారు. పోలింగ్‌కు 5రోజుల ముందే బ్యాటరీలు అమరుస్తామని.. మూడెంచల భద్రత మధ్య ఈవీఎంలు ఉంటాయన్నారు. నచ్చని ఫలితాలు వచ్చినప్పుడే ఈవీఎంలపై విమర్శలు చేస్తున్నారని.. ఈవీఎంలలో బ్యాటరీలు ఒకేసారి ఉపయోగిస్తామని వివరించారు.. ఈవీఎంల ట్యాంపరింగ్




అసాధ్యమంటూ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ తోపాటు.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన 15-30 నిమిషాలలోపు టీవీ ఛానెల్‌లలో చూపించిన ముందస్తు ట్రెండ్‌లను కూడా నమ్మవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ సూచించారు. 9.30 తర్వాత అసలైన ట్రెండ్స్ వెలువడతాయని పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ కారణంగా వక్రీకరణ, స్వీయ ఆత్మపరిశీలన అవసరం అంటూ పేర్కొన్నారు.కాగా.. హర్యానాలో ఓటమి షాక్ నుంచి కోలుకోలేకపోతున్న కాంగ్రెస్, ఇప్పుడు మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలపై మరింత ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్‌నేత రషీద్ అల్వీ సంచలన ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్‌కు, మోదీకి, %జుఎవీ%కి లింక్ పెట్టి, కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ పొలిటికల్ బాంబింగ్ చేశారు. ఈవీఎం టెక్నాలజీలో ఇజ్రాయెల్‌కు మంచి నైపుణ్యం ఉందని, ప్రధానికి ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఈవీఎంల ఆట ఎక్కడినుంచైనా ఆడవచ్చనీ, ఎన్నికల ముందే బీజేపీ ఇదంతా చేస్తుందని రషీద్ అల్వీ అనుమానం వ్యక్తం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఆరోపణలకు కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఈవీఎంలపై వివరణ ఇచ్చిన కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్.. ఈవీఎంలలో లోపాలు లేవనీ, 100శాతం సేఫ్ అని చెప్పారు.

ఇదిలాఉంటే.. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ నేత షెహజాద్ పూనావాలా కౌంటర్ ఇచ్చారు. ఎన్నికలకు ముందే ఓటమిని కాంగ్రెస్ అంగీకరించిందని పూనావాలా వ్యాఖ్యానించారు. పేజర్లలాలను హ్యాక్ చేయవచ్చని కాంగ్రెస్ అంటోందని తప్పుబట్టారు.. తెలంగాణ, కర్నాటకల్లో గెలిచినపుడు మాత్రం %జుఎవీ%ల మీద కాంగ్రెస్ ఆరోపణలు చేయలేదన్నారు.ఓటమి అంచున నిలబడిన కాంగ్రెస్, తమ నాయకుడు రాహుల్‌ను కాపాడటానికే %జుఎవీ%లపై నిందలేస్తోందని పూనావాలా విమర్శించారు.కాగా.. మహారాష్ట్రలో 288, జారండ్ 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. నవంబర్ 20న మహారాష్ట్ర ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.. జారండ్ ఎన్నికలు రెండు దశల్లో జరుగనున్నాయి.. నవంబర్ 13, 20న జారండ్ ఎన్నికలు, 23న ఫలితాలు వెలువడనున్నాయి.. నవంబర్ 13న 43 స్థానాలకు ఎన్నికలు, నవంబర్ 20న 38 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదలచేసింది.. మొత్తం 48 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి.. నవంబర్ 13న 47 అసెంబ్లీ, 1 ఎంపీ స్థానానికి ఉపఎన్నిక, నవంబర్ 20న ఒక అసెంబ్లీ, ఎంపీ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. నవంబర్ 23న ఉప ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
బుధవారం 16 అక్టోబర్ 2024

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** హైదరాబాద్ గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల పై చర్చించడం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించే విధానం గూర్చి చర్చించడం జరిగింది. నాయకులు, పార్టీ కార్యకర్తలు,పార్టీ అమలు చేస్తున్న పథకాలు సోషల్ మీడియాలలో చురుకుగా పాల్గొనేలా చూడాలని కోరారు. టిపిసిసి అధికార ప్రతినిది పల్లె రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో సుమారుగా గత 20 ఏండ్ల నుండి కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం లేనందున స్థానిక సంస్థలలో పార్టీకి అంతగా బలం లేకపోయింది.అధిష్టానం ఉమ్మడి మెదక్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని నామినేటెడ్ పదవులు పార్టీ పదవులతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి బలం చేకూరేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధిష్టానంను కొరడం జరిగింది. రాబోయే పట్టాభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. బిసి కులగణనత్వరగా పూర్తిచేసి ముదిరాజు సోదరులను బిసి డి నుండి బిసి ఏ గ్రూపులో కి మార్చడానికి కృషి చేస్తామని టీపిసిసి అధ్యక్షుడు హామీ ఇచ్చారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తున్నందుకు పార్టీ అధిష్టానంకు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు,మెదక్ పార్లమెంట్ ఇంఛార్జి నీలం మధు ముదిరాజు. మెదక్ డీసీసీ ఆంజనేయులు గౌడ్,సంగారెడ్డి డీసీసీ నిర్మల జగ్గారెడ్డి,సిద్దిపేట డీసీసీ తుంకుంట నర్సారెడ్డి,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరికాదు




**తెలంగాణ కెరటం పరిగి ప్రతినిధి :** పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ లో వివిధ ప్రజాసంఘాల నాయకులను అర్ధరాత్రి నుండి అరెస్టు చేయడం ప్రజాస్వామికమైన చర్య అని దామగుండం అడవి పరిరక్షణ వేదిక (సేవ్ దామగుండం జేఏసీ) తీవ్రంగా ఖండిస్తుంది.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గీత, కానోజు వెంకటేశ్వర్లు, మహిపాల్ , ఆనంద్, అశోక్, మాజీ సర్పంచ్ పూడూరు లక్ష్మయ్య, మహేందర్, మల్లేష్, సతీష్, శ్రీనివాస్ నాయక్ మల్కయ్య, నర్సింలు,రాములు,నవీన్ వివిధ సంఘాల నాయకులు పార్టీలనాయకులుమాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులనునొక్కేస్తూప్రజలకుసమాధానంచెప్పకుండా జిల్లా నాయకత్వాన్ని నిర్బంధించిబిజెపి కాంగ్రెస్ ఒంటరి పోకడలు సరైనవి కావు నేవీకి ప్రజలు వ్యతిరేకం కాదు కానీ దేశం కోసం అడవులను కూడా కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు దృష్టిలో పెట్టుకొని రాడార్ స్టేషన్‌ను వేరే చోటికి మార్చాలని అన్నారు.భవిష్యత్తరాలనుదృష్టిలోట్కొని హైదరాబాదులోని ర్దాక్షిణ్యంగా కూల్చివేతలు చేస్తున్న ప్రభుత్వం దామగుండం అడవినికాపాడేవిషయంలవిష్యత్తు కనిపించట్లేదాఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి పునర్ ఆలోచన చేసి రాడార్ స్టేషను ఎడారి ప్రాంతాలకు తరలించి అడవిని కాపాడాలని అన్నారు...

## వ్యవసాయ పొలం వద్ద గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు.



**తెలంగాణ కెరటంద, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.మండల పరిధిలోని కలాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన భూపాల్ తన వ్యవసాయ పొలం వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నారు. అన్న సమాచారంతో తనిఖీలు చేపట్టిన అధికారులు,12 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.రైతు ఎల్లబోయిన భూపాల్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు రామాయపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాణి,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ సిద్ధార్థ సిబ్బంది తెలిపారు.

# సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలి



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15:** అంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని అంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తు లను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌస్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట,పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్దులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గదిలో పరిశీలించారు. భోజనానికీ ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించుకోవాలి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తహసీల్దార్లకు సూచించారు.
- ధరణి పెండింగ్ దరఖాస్తులపై తాసిల్దార్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్.

**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15 :** మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్ లో ధరణి దరఖాస్తులు పెండెన్సీ పై సంబంధిత తాసిల్దారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో పెండెన్సీలో3,000ధరణి దరఖాస్తులు ఉన్నాయన్నారు. 30 జూన్ వరకు ఏవైతే పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉన్నాయో వాటిని వెంటనే త్వరితగతిన కలెక్టరేట్ సూపర్డెంట్ తో సమన్వయం చేసుకొని ముగించాలన్నారు.ఈ దరఖాస్తులకు ముగింపుకు వారం గడువు తేదీ ఇస్తున్నట్టు తెలిపారు జెన్యూన్ పట్టాదారు విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు ఇనాం కేసులో విషయంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలి చెప్పారు.డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు.మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, గ్రామస్థాయి పెరిగిన రీ సెటిల్మెంట్ రికార్డ్(ఆర్ ఎస్ ఆర్) విషయంలో




కాస్రా సంబంధిత బేస్ రికార్డ్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ధరణి దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో అందుకు స్పష్టమైన కారణాలు,సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని,అలా చేయడం వల్ల ప్రజలకుఎందుకు దరఖాస్తు తిరస్కరించారనేది అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో,మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారిస్థాయిలో,మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో ఉన్న దరఖాస్తులపై పక్కా ప్రణాళికతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లకు క్షేత్రస్థాయి సందర్శన శిక్షణ కార్యక్రమం.



**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్ మరియు వ్యవసాయ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పాదక పంపిణీ దారుల డిప్లమో కోర్సులో భాగంగా 48 వారాలపాటు శిక్షణ తరగతులు భాగంగా మంగళవారం మెదక్ జిల్లా డీలర్లకు క్షేత్ర సందర్శన రామాయంపేట నందు నిర్వహించడం జరిగింది రాష్ట్రంలోనే వినూత్నంగా అతి తక్కువ మంది పండిస్తున్నటు వంటి నూతన పంట అయినటువంటి ఖర్జూర సాగు చేస్తూ విజయవంతంగా తన సొంతంగా మార్కెటింగ్ చేస్తున్నటువంటి అభ్యుదయ రైతు శ్రీ సత్యనారాయణ ఖర్జూర క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ మెదక్ జిల్లా సంబంధించిన సుమారు 40 మంది డీలర్లకు విత్తనం దశ నుండి పంట కోత వరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల లో నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలతో పాటుగా విత్తనా పురుగుమందుల ఎరువుల చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడంతోపాటుగా వ్యవసాయంలో సరికొత్త రకాలైనటువంటి వివిధ పంటలను పండిస్తూ విజయవంతమైనటు వంటి అభ్యుదయ రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ వ్యవసాయంలోని నూతన సాంకేతికత ను డీలర్లకు అవగాహనకల్పించడంతోపాటుగా డీలర్ల ద్వారా వారి వద్దకు వచ్చేటువంటి రైతులకు వ్యవసాయ ఆధునిక సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా స్వల్పకాలిక పంటల కు ప్రత్యామ్నాయంగా దీర్ఘకాలిక పంటలను వేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనుసంధానకర్త నరేంద్ర,రైతు సత్యనారాయణతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సాయికృష్ణ, ప్రవీణ్, మెదక్ జిల్లాకు చెందిన 40 మంది డీలర్లు పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు... నిర్బంధ పాలన, ప్రజా వ్యతిరేక పాలన & కక్ష సాధింపు పాలన

**- ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా మూసీ నదికి మరణ శాసనం**

**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 15 :** వికారాబాద్ జిల్లా పరిగి లో ఇంత దారుణంగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుచేటు త్వరలో రామ్మోహన్ రెడ్డి మెడలో వస్తానని నిర్భయంగా చెప్పిన టిఆర్ఎస్ నాయకులు అక్రమ అరెస్టులు ఆపలేరని ఆందోళన వ్యక్తం చేశారు.

అయినటువంటి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా తెరాస నాయకులను ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పరిగి పోలీసులు తెరాస సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పూడూరు మాజీ ఎంపీపీ మల్లేశం కులకచర్ల మండల అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి పిరంపల్లి రాజు వికారాబాద్ జిల్లా టీ జాక్ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ జాక్ రవికుమార్ దామగుండం పరిరక్షణ సమితి చైర్మన్ వెంకటయ్య సునంద బుగ్గన యాదవ్ రామన్న మాదిగ సారా శ్రీనివాస్ రాములు ప్రవీణ్ ఆనంద్ దేవనానిగూడెం బుచ్చన్న కులకచ్చర్ల బుచ్చన్న గారు వివిధ ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కులకచ్చర్ల పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది...



# వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15:** మంగళవారం రోజున సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్. ఒ. ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటీకి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్ కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామాత విగ్రహాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**

**బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి :** హైదారాబాద్ లోని హిందూ దేవాలయాలపై జరిగిన దుండగుల దాడిని ఖండిస్తూ ఈరోజు ఆత్మకూర్ హిందువాహిని ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణ కేంద్రంలో రాస్తారోకో దుండగులు దిష్టి బొమ్మను దహనం చేశారు, అనంతరం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో %ూ×% కి పిర్యాదు చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో హిందూ దేవాలయాలపై దుర్గామాత విగ్రహంపై పై జరిగిన దాడిని భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి దుండగులను కఠినంగా శిక్షించాలని లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో హిందువాహిని వనపర్తి జిల్లా సంపర్క్ ప్రముఖ్ అశోక్ నందు, కుమ్మరి మాసన్న, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, తమ్మలి విజయ్, మండ్ల సూరి, సమ్మద్, ఆంజనేయులు, అశోక్, తిమ్మప్ప, కస్తూరి లక్ష్మి నారాయణ, శ్యామ్, చందు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# దోమలో గ్యారిమి మాశికం..

**- ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు**



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 15 :** దోమ... దోమ మండల కేంద్రంలో మంగళవారం గ్యారిమి నెలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వాహించారు సోమవారం రాత్రి ఊరేగింపుతో పీర్లకు దట్టి ర్యాలీ గా వెళ్లి బహుకరించారు ముస్లిం యువకులు అట పాటలతో ఉత్సహంగా నిర్వహించుకునారు ఈ ఉత్సవ కార్యక్రమం లో సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య మజీద్ పంతులు జులాని శివకుమార్ రెడ్డి బుచ్చి రెడ్డి ముస్లిం సోదరులు ఖాజా పాషా కమర్ మైనొద్దీన్ జావీద్ షెబ్బీర్ సాజిద్ ఖాజా మున్ని ఖలీల్ రఫీక్ ముస్లిం మత పెద్దలు ముస్లిం యువ సోదరులు పెద్దఎత్తున పాల్గొని అన్న దాన కార్యక్రమం నిర్వహించారు...

# రేవంత్ రెడ్డి కి ఇంత భయం ఎందుకు పట్టుకుంది తెరాస కౌన్సిలర్ గోపాల్, తెరాస నాయకులు అశోక్




**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 15 :** అస్సలు మీరు మాట్లాడే మాటలు ఇప్పుడు ఇలా పోలీసు లను అడ్డం పెట్టుకొని చేసే చేతలు సంబంధం ఉందా..? సిగ్గులేకుండా మేము ప్రజా పాలన చేస్తున్నాం అని స్టేజీల మీద ఊక దంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం మళ్ళీ.వికారాబాద్ జిల్లా దామగుండం పచ్చని అడవిలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక్కటై ప్రతిపక్ష పార్టీ నాయకులను ప్రజాసంఘాల నాయకులను ప్రజలను అరెస్టు చేసి గృహ నిర్బంధాలు చేసి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ బిజెపి దొంగనాటకాలను రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తెరాస పార్టీ నాయకులు పడిగళ్ళ అశోక్ అన్నారు...

# సెల్ఫ్ డిఫెన్స్‌కు కరాటే చాలా ముఖ్యం

- ఆత్మరక్షణ గురించి చిన్నప్పుడే పిల్లలకు కరాటే నేర్పించాలి - మహిళలకు కరాటే మరీ చాలా ముఖ్యం
- జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా సిద్దిపేట షోటోకాన్ స్టైల్ కి చెందిన 14 కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన చిన్నారులకు బ్లాక్ బెల్ట్స్, సర్టిఫికెట్ నిన్న కమిషనర్ కార్యాలయంలో అందజేసిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి




**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి :** అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే చాలా ముఖ్యం, ఆత్మ రక్షణ గురించి చిన్నప్పుడే పిల్లలకు కరాటే నేర్పించాలి, మహిళలకు కరాటే మరీ ముఖ్యం,కరాటే నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్ తో పాటు శారీరకగాను, మానసిక గాను ఎంతోగానో దోహదపడుతుంది ఈ కరాటే నేర్చుకోవడం వలన ఎస్ జి ఎఫ్ ఐ(స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో) మెరిట్ సాధించి తల్లి తండ్రులకు విద్యా నేర్పిన గురువు కు మంచి పేరును తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ పోటీ ప్రపంచంలో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే కరాటే బాగా ఉపయోగపడుతుంది.

విద్యతో పాటు ఆటలు, మరియు కరాటే, సంగీతం సాహిత్యం, ఏ రంగంలో ప్రావీణ్యం ఉంటే ఆ రంగంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కరాటే చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు, జిల్లా జోనల్ చీఫ్ భాగ్యరాజ్ , మరియు బ్లాక్ బెల్ట్ మాస్టర్స్, ప్రవళిక, తేజశ్విన్ పాల్గొన్నారు.

## పంచాలింగాల క్షేత్ర పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి



**తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 15):** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన క్షేత్రం గుట్టకింద ఉన్న బోగమహేశ్వరంలో పంచలింగలా క్షేత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పంచలింగాల ఆలయాన్ని పునర్నిర్మాణం పనులను మంగళవారం ప్రారంభించిన దేవస్థాన కమిటీ చైర్మన్ బీర%శీ% మాధవ రెడ్డి ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన పై అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రత్యేకమైన చొరువ తీసుకొని ఎపుడు సమీక్ష జరుపుతూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి డైరెక్టర్ పవన్ కుమార్,మాజీ చైర్మన్ లచ్చు నాయక్ ఆలయ ఈవో శ్రీనివాస్ రావు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ నాయక్,జబ్బు వెంకట్,శివ,నరసింహ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి.



**తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 15) :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి ఆలయ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన బీరం మాధవరెడ్డి మంగళవారం ఆలయ ప్రాంగణాల్లో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చునాయక్, ఆలయ కమిషనర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ముగింపు.

- మెదక్ జిల్లా బిజెపి ఇన్చార్జి మురళీధర్ గౌడ్.



**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నాటికి ముగిసింది. చివరి రోజు ముగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ఇన్చార్జి మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ఎం.ఎల్. న్ రెడ్డి ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతల శేఖర్,రాష్ట్ర నాయకుడు వెలుముల సిద్ధరాములు,పట్టణ అధ్యక్షుడు భానుచందర్,పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్ రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకుడు దామోదర్,లావణ్య, శంకర్ గౌడ్,సందీప్,నితిన్, కనకరాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్




**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 15:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సీపీఐ పార్టీ సహకరిస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో జనగామ నియోజకవర్గానికి చేసింది శూన్యమని, రెండు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూ కబ్జాలు చేసిండు తప్ప ఈ ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. చేర్యాల ఒకప్పుడు తాలూకగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండి వెలుగు వెలిగిన చేర్యాల చిన్న మండలంగా కుదించబడి పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందని, చేర్యాలకు పూర్వం తీసుకురావలనే ఉద్దేశ్యంతో అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి గత ఎనిమిది సంవత్సరాలుగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు, వినతులు, అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ స్పందించకుండా రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. డివిజన్ పరంగా చేర్యాల, కొమురవెల్లి సిద్దిపేటలో, మద్దూర్, దూల్మిట్ట మండలాలను హుస్నాబాద్ లో, నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్దిపేట ఈ విధంగా ముక్కలు చెక్కలు చేసి కుక్కలు చింపిన విస్తారులాగా విడదీసి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను దొరల పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు మేధావులు ఏకమై బీఆర్ఎస్ ను ఓడించడం కోసం ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు 6 గ్యారంటీలలో భాగంగా ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, 500లకు గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేసి ఇచ్చిన మాటకు నిలబెట్టుకుని ప్రజా ప్రభుత్వంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి లు ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేసి సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో సీపీఐ పనిచేస్తుందని గుర్తు చేశారు. చేర్యాల ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ అంశం, ఈ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల నాయకులు గూడెపు సుదర్శన్, సిద్దిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలిసిమెలిసి ఉండాలి



**తెలంగాణ కెరటం సిద్దిపేట్ క్రైమ్ ప్రతినిధి :** గత కొన్ని రోజుల నుండి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల విషయంలో సిద్దిపేట పట్టణంలో ఉన్న వివిధ మత పెద్దలతో సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశం/ పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన సిద్దిపేట ఏసిపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావులి వివిధ మత పెద్దలు మరియు రాజకీయ నాయకులు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలిశాంతి సౌభాతృత్వం ఉంటే అభివృద్ధికి అడుగులు పడినట్లే సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. పట్టణంలో అకస్మాత్తుగా అనుకోకుండా ఏవైనా చిన్న చిన్న సంఘటన జరిగినప్పుడు అందరూ కలసి ఐక్యమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరో చెప్పుడు మాటలువిని ఐక్యమత్యాన్ని చెడగొట్ట వద్దని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం తప్పకుండా ఉంటుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు.

ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు.యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఉన్నతనమైన ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు.

సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ మతాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాల్సిందే

- స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుతాం - ఇంటింటి చెత్త సేకరణ చేసే మున్సిపల్ వాహనాల డ్రైవర్ లతో సమావేశం - సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి :** ఈ సందర్భంగా కమిషనర్ పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణలో ప్రముఖ పాత్ర వహించేది చెత్త వాహనాల డ్రైవర్ లు,సిబ్బంది కాబట్టి తప్పనిసరిగా ఉదయం మున్సిపల్ కార్యకయంలో సిబ్బంది హాజరు తీసుకున్న అనంతరం వెంటనే వార్డులలో చెత్త సేకరణకు వెళ్ళాలని ఆదేశించారు. మనం సరైన సమయానికి వార్డులలోకి వెళ్తేనే పట్టణ నివాసితులు చెత్తను వేరు చేసి వాహనానికి ఇస్తారన్నారు. అన్ని వాహనాల ఫిట్నెస్ చెక్ చేపించాలని ఆదేశించారు.ఏవైనా వాహనాల ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్న సమయంలో ప్రతిరోజు ప్రతి వార్డులో 10 గృహాల నుండి చెత్త సేకరణ చేసినట్లుగా వారి వద్ద నుండి సంతకాలు సైతం పుస్తకంలో సేకరించాలని ఆదేశించారు. చెత్త సేకరణ అయిన అనంతరం మధ్యాహ్నం సమయంలో పట్టణ శివారు ప్రాంతాల్లో సైతం ఉన్నటువంటి చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతి వార్డులో చెత్త తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు చెత్త ఇచ్చేలా చూడాలని ప్రతి ఆర్ పి వార్డులో ఉదయం సమయంలో తిరగాలని ఆదేశించారు.అందరం శ్రమించి సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుదామన్నారు. డి ఆర్ సి సి లోని కాంపాక్టర్ ని వెంటనే మరమ్మత్తు చేపించలని డి ఈ ని ఆదేశించారు.వాహనాలు ఏ సమయానికి ఏ ప్రాంతంలో ఉన్నాయి రోజులో ఎన్ని కిలో మీటర్లు తిరిగింది అనే ప్రతి సమాచారం జి పి ఎస్ ట్రాకింగ్ విధానం ద్వారా పరిశీలించటం జరుగుతుందన్నారు.చెత్త సేకరణ వాహనాలకు ఏవైనా మరమ్మత్తులు చేయించాల్సి ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి మరమ్మత్తులు చెపించాలని ఆదేశించారు.

**సమావేశంలో ప్రేరణ :** (డి ఈ) ,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్), కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాండాకి వెళ్లే దారిని నిర్మించండి.



**తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 15):** దఅచ్చంపేట నియోజకవర్గ పరిధిలోగల ఏజెన్సీ ప్రాంతమైన అమ్రాబాద్ మండలం మన్ననూర్ సమీపంలో గల ప్రతాపరుద్రుని కోట తాండాకు వెళ్లేందుకు రోడ్డు లేకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. అత్యావసర సమయంలో గిరిజనులకు నరకయాతన తప్పడం లేదు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. తండాకు వెళ్లేందుకు రహదారిని నిర్మించాలని, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని, తండాకి వెళ్లే దారిని నిర్మించాలని తాండ గిరిజనులు కోరుతున్నారు.

## డాక్టర్ బండ ఈశ్వర్ రెడ్...

- పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలశిభిరాలు ప్రారంభం,
- జిల్లా పశు వైద్య శాఖ అధికారి,డాక్టర్ బండ ఈశ్వర్ రెడ్డి,




**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి :** రైతులు పశువులకు, టీకాలు వేయించుకోని 'గాలికుంటు వ్యాధిని నివారించాలని అన్నారు. జాతీయ పశువుల వ్యాధుల నివారణ పథకంలో భాగంగా. ప్రతి సంవత్సరము రెండుసర్లు, అనగా 6 నెలలకు ఒకసారి, ఉచితంగా, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని, తద్వారా, భారత దేశాన్ని గాలి పంటు వ్యాధి రహీత దేశంగా మార్చాలని కేంద్రప్రభుత్వం, భావిస్తొంది. ఇందులో భాగంగా మంగళవారం నుండి, నారాయణపేట జిల్లా లోని అన్ని గ్రామలలో, నెల రోజుల పాటు, 26 పశు వైద్య శాఖ బృందాలు, గేదెలు, ఆవులు, దూడలతో ఎద్దులలో, గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, జిల్లా పశు సంసరిశశాఖ అధికారి, డా. బి. ఈశ్వరరెడ్డి, తెలిపారు . 15.10.24 నాడు, జిల్లా కేంద్రంలోని, పశువైద్యశాల ఆవరణలో, గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నారాయణపేట్ట మార్కెట్ కమిటీ చైర్మఊ, (వ్యవసాయ మార్కెట్ &మిటీ) త్రి. శివారెడ్డి , ప్రారంభోత్సవము చేయడం జరిగిది. అని తెలిపారు,ఈ కార్య క్రమంలో స్థానిక పశువైదానంధికారి, డా. అనిరుద్ద ఆచార్య, సిబ్బంది, శ్రీ హనుమతూ, రాములు, రైతులు పాల్గొన్నారు. సదాశివారెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి, డాఎ బి.ఈశ్వరరెడ్డి, మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు ఈ వ్యాధి వైరస్ వల్ల సంక్రమిస్తుంది. గాలి, నీరు, ఆహకారం, ఒక ఏమవు నుండి, పురాక పశువులు సాకుతుంది. బారిన పడిన పశువులలో మూతి, కాళ్ళకు పుండ్లు ఏర్పడి, నాలుక నుండి లాలాజలం కారుతుంది.. పశువులు నీరసించి, పాల ఉత్పత్తి తగ్గుతుంది. వ్యవసాయానికి ఉప యోగించే పనుకులు నీరసించి పనిచేయ లేక పోతాయి. కావున రైతులు, ఉచితంగా, వేసే ఈ టీ కాలను, మా సిబ్బందిచే దనువులకు వేయించుకుని వాటిని వాటి సంరక్షించుకొని పశువులను గాయాలను గాలికుంటు వ్యాధిని నివారించడం ప్రభుత్వం "ముఖ ఉద్దేశ్యం. అని అన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన మెదక్ డివిజనల్ అధికారి చాంద్ షరీఫ్ భాష



**తెలంగాణ కెరటంద, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** మెదక్ డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి చాంద్ షరీఫ్ భాషా నూతనంగా మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న కృష్ణారావు డి ఈ బదిలీ పై హైదరాబాద్ కార్పొరేటర్ ఆఫీస్ కు బదిలీ కావడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన చాంద్ షరీఫ్ భాషా డిఈ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ అశోక్, నాగరాజు, రాజేశ్వరరావు ,ప్రవీణ్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కంఠారెడ్డి తిరుపతి రెడ్డిని కలిసిన పాపన్నపేట బిఆర్ఎస్ నాయకులు.





**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** హైదరాబాద్‌లోని కంఠారెడ్డి క్యాంపు కార్యాలయంలో బిఆర్ ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శు భాకాంక్షలు తెలియజేసిన పాపన్నపేట మండల మాజీ జడ్పీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ఏడుపాయల ఆలయ కమిటీ డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుక



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15) :** మిస్సైల్ మెన్ భారత మాజీ రాష్ట్రపతి మరియు ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఏపీజె అబ్దుల్ కలాం జయంతి వేడుకను మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆయన దేశానికి ఎనలేని సేవలు చేశారని, ఆయన జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుందని, ఆయన నిరాడంబరం జీవితం, నీతి నిజాయితీ ప్రపంచానికి ఎంతో ఆదర్శనీయమము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొన్నారు.

# బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘాన సన్మానం



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామితులైన జనగామ మాజీ సర్పంచ్ పాత రాజు ని మరియు డైరెక్టర్ తోట రమేష్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ ఆధ్వర్యంలో మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువలతో ఘన సన్మానం చేశారు. మున్ముందు ఉన్నత పదవులు పొందాలని ఆకాకసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, రోడ్డ బాబు, సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, రంజిత్ కుమార్ శివకుమార్, మాణిక్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో రాణించిన కృష్ణవేణి విద్యార్థి




**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 15 :** మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట మండలం కోస్గిలో ఈనెల 3 నుంచి 5 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో చేర్యాల పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి పి. హేమచంద్ర హ్యాండ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పరు పలువురి మన్ననలు పొందాడు. ఉత్తమ ప్రతిభ చూపిన వారిని జాతీయస్థాయిలో ఎంపిక చేయడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. మంగళవారం ఆ విద్యార్థి హేమచంద్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మట్ట దేవేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రఖ్యాతలు జాతీయస్థాయిలో పెంపొందేలా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాళ్ల బండి కనకచారి, పిఈటి వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్

**- రాజేందర్‌ను సన్మానించిన మంత్రి జూపల్లి.**




**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15,):** నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించుటకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావును, మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం హైదరాబాదులో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించుటకు సహకరించిన మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియామకమైన అడ్వకేట్ రాజేందర్ ను శాలువా కప్పి సన్మానించి మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కాలేజీల విద్యార్థులకు మంజూరు చేసే వరకు నిరవధిక కళాశాలలు బంద్

**- కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

**- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.**



**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయకపోవడం వల్ల కాలేజీ యజమాన్యాలు లక్షల రూపాయలు అప్పులు చేసి కాలేజీలు నడిపించడం సాధ్యం కావడం లేదని నిరసిస్తూ మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా మూసి వేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా రామాయంపేట స్నేహ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకుడు పోలీస్ దేవేందర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీలకు, పీజీ కాలేజీలకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వాలు మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల విద్యార్థులకు స్కాలర్షిప్ల వస్తేనే కళాశాలలు నడిపించే విధంగా తయారయిందని ఆయన అన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్ల, ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయడంలో గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే అధ్యాపకులు తిండి తిప్పలు లేకుండా పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు విద్యాసంవత్సరం పాఠాలు వినకపోవడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రవీణ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# దేశాయ్ బీడీ కంపెనీ పిడి కార్మికులను మోసం చేస్తుంది

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని రేపు అనగా 16వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశ బీడీ కంపెనీ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారానాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలి జిల్లాలో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ 16 నాడు సిరిసిల్లా రోడ్ లోని దేశ బీడీ కంపెనీ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ఈ ధర్నాకు హాజరై కార్మికుల పక్షాన నిలవాలని కోరుతున్నాం. కే చంద్రశేఖర్ సిఐటియు బీడీ సిగార్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు



# ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి సర్కారు అగౌరవపరిచింది

**- బీఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల శ్రీనివాస్**

**తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 15 :** తెలంగాణ ఆడబిడ్డలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల శ్రీనివాస్ అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ, తెలంగాణ లోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి అంగరంగ వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేసి, వారి మనోభావాలకు అనుగుణంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా వ్యవహరించిందని, కాని నేడు బతుకమ్మ పండుగకు చీరలు లేవని, ఆడ పడుచులను సీఎం రేవంత్ రెడ్డి అగౌరవపరిచారని, బతుకమ్మ పండుగ కళ తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా డబ్బులు పంటల కోత సమయం వచ్చిన పడలేదని, దసరా కు ఇస్తానని చెప్పిన ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, మహిళల ఖాతాలలో వేస్తానని చెప్పిన 2,500 రూపాయలు వేయలేదని, కల్యాణలక్ష్మి కి తులం బంగారం అని చెప్పిన ఏ హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి రైతులకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం గారికి ఘనంగా నివాళ్లు




**తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి 15 అక్టోబర్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ఆక్సిజన్ పార్కు వద్ద ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ రుబిన నజీబ్ పులమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది వారితోపాటు నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం నారాయణఖేడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తనయులు అభిషేక్ శెట్కార్ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్ నారాయణఖేడ్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి. అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, కౌన్సిలర్ పూటలా విఠల్, కుర్మా సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మాల్గొండ అనంతరం వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఒక సాధారణ స్థాయి నుంచి ఒక రాష్ట్రపతిగా ఎదగడం దేశ శ్రేయస్సు కొరకు పాటుపడిన నేటి యువతకు ఆదర్శప్రయం

# ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కాలేజీల విద్యార్థులకు మంజూరు చేసే వరకు నిరవధిక కళాశాలలు బంద్

**- కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

**- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.**






**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయకపోవడం వల్ల కాలేజీ యజమాన్యాలు లక్షల రూపాయలు అప్పులు చేసి కాలేజీలు నడిపించడం సాధ్యం కావడం లేదని నిరసిస్తూ మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా మూసి వేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా రామాయంపేట స్నేహ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకుడు పోలీస్ దేవేందర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీలకు, పీజీ కాలేజీలకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వాలు మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల విద్యార్థులకు స్కాలర్షిప్ల వస్తేనే కళాశాలలు నడిపించే విధంగా తయారయిందని ఆయన అన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్ల, ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయడంలో గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే అధ్యాపకులు తిండి తిప్పలు లేకుండా పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు విద్యాసంవత్సరం పాఠాలు వినకపోవడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రవీణ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# భానుచందర్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**- రామాయంపేటలో ఘనంగా నిర్వహించారు.**



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా కొనసాగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం చివరి రోజు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించామని బాలచందర్ తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన ఉందని బిజెపిలో చేరడానికి పెద్ద ఎత్తున చేరడానికి ప్రజలు సుముఖత తెలుపుతున్నారని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు...



**అక్టోబర్ 15 తెలంగాణ కెరటం జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిజామాబాద్ లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు హృదయపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడుగు గంగాధర్. మద్నూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. సంగమేశ్వర్. మాజీ జడ్పీటీసీ కమల్ కిషోర్. మైనారిటీ సీనియర్ నాయకులు పాషా సెట్. అమృత్వార్ వినోద్. శెట్కార్ రాజ్ సెట్. పుల్లేన్ విఠల్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



**తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి. అనంతరం పుష్పగుచ్చ నుంచి శుభాకాంక్షలు తెలిపారు.

# పశువులకు రోగనిరోదక టీకాలు వేసినా వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ



**తెలంగాణ కెరటం అక్టోబర్ 15 దర్మపురి నియ్జొజక వర్గ ప్రథినిది :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఉండెడ గ్రామంలో106 పశువులకు (ఆవులకు ఎడ్లు గేదలు లేగలు దూడలు) ప్రభుత్వం అందించు ఉచిత గాలికుంటు రోగ నిరోదక టీకాలు వేసినా మండల వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ ఈ కార్యక్రమంలో వి ఏ లు ఏ నాగరాజు ఎస్ రాజెందర్ ఓఎస్ లు నవీన్ కుమార స్వామి చంద్రయ్య పాడిరైతులు తదితరులు పాల్గోన్నారు

# అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ కేటాయింపు.

-అనివార్య కారణాలవల్ల (03) పోస్టింగ్స్ నిలుపుదల.

-జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ.



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:**కౌన్సిలింగ్ ప్రక్రియ నడుమ 269 ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశహాలు నందు డిఎస్సి -2024 నియామకల్లో భాగంగా మెదక్ జిల్లా నుండి ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి వివిధ పాఠశాలల్లో పోస్టింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని మొత్తం-272 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా ముగ్గురు పోస్టింగ్ అనివార్య కారణాలవల్ల పక్కన పెట్టడం జరిగిందని, మొత్తం ఈరోజు 269 వివిధ కేటగిరీలో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ కేటాయించడం జరిగిందన్నారు. నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టే ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ పలు సూచనలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను బోధించడంతోపాటు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా పాఠశాలకు పేరు ప్రఖ్యాతులుగా తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎల్.ఆర్.ఎస్ ఫీల్డ్ పరిశీలించిన సబ్ కలెక్టర్



**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి అక్టోబర్ 15. :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ఫీల్డ్ మంగళవారం మధ్యాహ్నం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె సూచనలు ఫ్రెండ్ వెరిఫికేషన్ వీలైనంత త్వరలో పూర్తి చేయాలని అధికారులను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్ పంచాయత్ సెక్రెటరీ యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీలైనంత త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి అక్టోబర్ 15 :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 16 తేదీ నుండి అన్నీ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలపై ఎంపీడీవో తాసిల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.రైతులు అకాల వర్షాల కారణంగా కురుస్తున్న వర్షాలతో ఆందోళన చెందుతున్నారని వీలైనంత త్వరలో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మార్కెట్ సెక్రటరీలు ఎం పి ఎం గిర్దవల్ తదితరులు పాల్గొన్నారు

# లద్నూర్ రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేసి రైతాంగానికి నిలందించాలి.

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ డిమాండ్ .




**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(15).** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం లద్నూర్ గ్రామ శాఖ మహాసభ రాగుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాళ్ల బండి శశిధర్ హాజరై మాట్లాడుతూ లద్నూర్ రిజర్వాయర్ ప్రారంభించి 14 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ ఆ రిజర్వాయర్ 30% అసంపూర్తిగా ఉందని గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం పనులను పట్టించుకోలేదని నామమాత్రంగా నీళ్లు వదిలి చేతులు దులుపుకున్నారని దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిజర్వాయర్ ను వెంటనే పూర్తిచేసి మద్దూరు దూల్మిట్ట మండలాలకు నిరందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు
ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, మండల గ్రామ నాయకులు కొండూరు ఎల్ల స్వామి, కొమ్ము భాస్కర్, కాసర్ల కనకయ్య,ఉడత సిద్ధమలు ,కొలుపుల శీను, రవి రాజయ్య, మల్లయ్య ,హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

# నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి.

-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలి.

-నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ప్రక్రియ పూర్తి.

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15):** డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 210 మంది నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ విధానంలో వారికి పాఠశాలలను కేటాయింపుల ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సబ్జెక్టుల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి నూతన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, డీఎస్సీ కమిటీ చైర్మన్ బాదావత్ సంతోష్ తెలిపారు.కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు.కౌన్సిలింగ్ ప్రక్రియను, పాఠశాలలు ఉపాధ్యాయ ఖాళీల వివరాలను డీఈఓ గోవిందరాజులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య, ఖాళీలను వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల పోస్టుల భర్తీ కోసం ఇప్పటికే నాగర్ కర్నూల్ జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టుల ఆధారంగా అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.129 మంది ఎస్జిటి ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు, 13 మంది భాష పండితు ఉపాధ్యాయులు, 66 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న పాఠశాలలకు కేటాయింపుల ఉత్తర్వులను అందజేయడం జరిగిందని తెలిపారు.ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు బుధవారం నుండి తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై రిపోర్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా కృషి చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు.ప్రభుత్వ విద్యలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుంచేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని నూతన ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిఇఓ గోవిందరాజులు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, డిఎస్ఓ రాజశేఖర్ రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ల శెట్టి, వెంకటయ్య నరసింహులు, నూతన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ ప్రక్రియను వివిధ సంఘాల నాయకులు పాల్గొని పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అజయ్ యాదవ్ను పరామర్శించిన ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు సాయిబాబా.



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15) :** గత రెండు రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అజయ్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అజయ్ యాదవ్ను ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు సాయిబాబా మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుతున్నందున నమ్మకాన్ని జాతీయ నాయకులు సాయిబాబా గాయపడ్డ అజయ్ యాదవ్ను పరామర్శించి నిరూపించారు. అజయ్ కి మెరుగైన వైద్యం సదుపాయాలు అందించాలని ఆస్పత్రి యజమాన్యాన్ని కోరారు. అజయ్ యాదవ్ను పరామర్శించిన వారిలో నాగర్ కర్నూల్ జిల్లా ఎన్టిఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణ

- వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు ఆదేశించారు.



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:**మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో హౌస్లపల్లి వార్డ్ నెంబర్ రెండు,సంబంధిత అధికారులతో కలిసి సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3,782ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతినపరిష్కరించాలన్నారు.జిల్లాలోని మున్సిపల్, పరిధిలోని లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు.జిల్లాలోని మున్సిపాలిటీలలో,పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖ ల సమన్వయము క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈడీఎం సందీప్,ఇరిగేషన్ ఈ ఈ, రెవిన్యూ,ఆర్ ఐ లక్ష్మణ్ మున్సిపాలిటీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం గారికి ఘనంగా నివాళ్లు





**తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి 15 అక్టోబర్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ఆక్సిజన్ పార్కు వద్ద ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ రుబిన నజీబ్ పులమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది వారితోపాటు నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం నారాయణఖేడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తనయులు అభిషేక్ శెట్కార్ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్ నారాయణఖేడ్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి. అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, కౌన్సిలర్ పూటలా విఠల్, కుర్మా సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మాల్గొండ అనంతరం వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఒక సాధారణ స్థాయి నుంచి ఒక రాష్ట్రపతిగా ఎదగడం దేశ శ్రేయస్సు కొరకు పాటుపడిన నేటి యువతకు ఆదర్శప్రయం

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన వాసర్

**బినారాయణఖేడ్ నియోజకవర్గంతెలంగాణ కెరటం:సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి 15 అక్టోబర్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నీ ప్రారంభం 16-10-2024 నాడు మధ్యాహ్నం 2:00 గంటలకు బుధవారం నాడు శంకుస్థాపన లో పాల్గొనున్న మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా శ్రీ సురేష్ కుమార్ శేట్కర్ పార్లమెంట్ సభ్యులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞతల సభ ఉంటుంది కావున నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్లు. మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీ లు ఎంపీటీసీలు. పిఎసిస్ చైర్మన్లు మాజీ చైర్మన్లు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది

## ఈనెల 18 ఉదయం 9 గంటల కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గ్రౌండ్ నాగర్‌కర్నూల్ నుండి లిటిల్ ఫ్లవర్ స్కూల్ నాగర్‌కర్నూల్ వరకు టార్చ్ రిలే కార్యక్రమం.



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15):**తెలంగాణలో క్రీడలు మరియు క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడానికి మరియు క్రీడలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతిష్టాత్మకంగా గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ విభాగాలలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కప్ 2024 నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ యువతకు అవగాహన కల్పించేందుకు 2024 అక్టోబర్ 3వ తేదీన గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా క్రీడాకారులు/అథ్లెట్లతో ప్రారంభించి సింబాలిక్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించాలనినిర్ణయించింది. ర్యాలీ 33 జిల్లాల ప్రధాన కార్యాలయాలను దాటి 2380 కిలోమీటర్ల మేర రాష్ట్రవ్యాప్తంగాకొనసాగుతుందనీ.దీనికి సంబంధించి, పైన పేర్కొన్న కార్యక్రమం 12వ రోజు అంటే 18-10-2024 ఉదయం 9 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లాలో షెడ్యూల్ చేయబడింది. మరియు నాగర్‌కర్నూల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ గ్రౌండ్ నుండి లిటిల్ ఫ్లవర్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందనీ.కావున 14 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు మరియు క్రీడా సంఘాలు మరియు జిల్లాకు చెందిన జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడాకారులు మరియు సీనియర్ ప్లేయర్స్ మరియు శిక్షణార్థులు మరియు అకాడమీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో అధిక సంక్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

## యోగ పోటీలలో జాతీయ స్థాయికి ఆకునూరు విద్యార్థులు




**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 15 :** సెప్టెంబర్ 3 నుండి 5 వరకు సంగారెడ్డి లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 8వ తరగతి విద్యార్థి ఏం. సాత్విక, 7వ తరగతి విద్యార్థి పి.అవంతిక లు ఆర్టిస్టిక్ యోగ పేర్ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయిలో యోగా పోటీల లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులకు యువజన సంఘం నాయకుడు సందెబోయిన వెంకటేష్ 8 వేల రూపాయల విలువగల యోగ దుస్తులు అందజేశారు. నవంబర్ 8 నుండి 12 వరకు అస్సాంలోని గోహతిలో జరిగే పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. ఐలయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సైదా, ఉపాధ్యాయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ఏం. కవిత తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన డాక్టర్. శివ దయాల్.

### రోగులకు మందులు సక్రమంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

### ఆస్పత్రికి వచ్చిన రోగులను బాగా చూసుకోవాలి.



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:**మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిని జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ డాక్టర్ శివ దయాల్ సందర్శించారు. ఆస్పత్రిలోని రోగులను పరిశీలించారు. రోగులకు సిబ్బంది మందులు అందిస్తున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం ఆసుపత్రి లోని రికార్డులను చెక్ చేశారు. ఆస్పత్రిలో బెడ్ పై ఉన్న రోగులను పరిశీలించారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది రోగులకు మంచి సేవలు అందిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్. లింబాద్రి, సూపర్డెంట్ సుకన్య, వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎక్కడా రాజీ పడబోము ,సిఎం రేవంత్ రెడ్డి






**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (అక్టోబర్ 15)** దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎక్కడా రాజీ పడబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత నావికాదళం వివిఎల్ఎఫ్ రాడార్ కేంద్రం ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా పూడూరు మండల ప్రాంతాన్ని వ్యూహాత్మక ప్రాంతంగా ఎంచుకుందని అన్నారు. దీనిపై రాజకీయాలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. వి ఎల్ ఎఫ్ రాడార్ కేంద్రం వల్ల స్థానికులకు గానీ ఈ ప్రాంతానికి గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని చెప్పారు.భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజున నావికా దళం నిర్మించనున్న వీఎల్ఎఫ్ రాడార్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి , పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టుకు సంబంధించి పలు కీలక అంశాలను వివరించారు.రక్షణ శాఖకు హైదరాబాద్ మొదటి నుంచి వ్యూహాత్మక ప్రాంతంగా ఉంది.

అనేక రక్షణ పరిశోధనా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి.రాజకీయాల్లో సైద్ధాంతిక వైరుధ్యాలు ఉండొచ్చు. కానీ దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలి.

ఈ ప్రాజెక్టు ఏర్పాటు నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. రక్షణ శాఖ మంత్రి అడిగిన వెంటనే మేం కార్యాచరణను ముందుకు కొనసాగించాం.దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం. ఈ ప్రాజెక్టు కారణంగా స్థానికులకు, పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. 1990 లో తమిళనాడులో ఏర్పాటు చేసిన వీఎల్ఎఫ్ వల్ల ప్రజలకు, ప్రాంతానికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు.ఇక్కడ 400 ఏళ్ల నాటి రామలింగేశ్వర స్వామి ఆలయం ఉంది. మందిరానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి.నావికా దళం ఇక్కడ ఏర్పాటు చేసే విద్యా సంస్థల అడ్మిషన్లలో స్థానికులకు మూడింట ఒకవంతు అవకాశం కల్పించాలి.

ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుంది. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈ వీఎల్ఎఫ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. దీని ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి గారు చూపిన చొరవను అభినందించారు.రక్షణ శాఖలో సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రిగారు సమగ్రంగా వివరించారు. నేవీ చీఫ్ దినేష్ కుమార్ త్రిపాఠీ స్వాగతోపన్యాసం చేశారు.

# సమగ్ర కులగణనకు కసరత్తు..!!

## ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు. సమగ్ర కులగణన చేపట్టేందుకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:** ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలువెలువడనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది.జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ,ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని గత కొన్నాళ్ల నుంచి బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేళ్ల అనంతరం మరోసారి సమగ్ర కులగణన చేపట్టనుండటం విశేషం.

**సమగ్ర వివరాల సేకరణ.**

కులగణనలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి కుటుంబం కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు, విద్యా, ఉద్యోగం తదితర పరిస్థితులను సేకరించనున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి సమగ్ర నివేదికను జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదించనున్నారు. బీసీల్లోని ఉపకులాలను సైతం ఈ సర్వేలో పొందుపరచనున్నారు. దీని ద్వారానే రానున్న పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీల కోటాను నిర్ధారించనున్నారు.రాజకీయ అవకాశాలు లభిస్తాయని.ప్రస్తుతం మూడు జిల్లాల్లోనూ మొత్తం జనాభాలో సుమారు 52 శాతం బీసీ జనాభా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనాదిగా ఆధిపత్య వర్గాల అండ లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఏళ్ల నుంచి ఆయా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ సర్వే ద్వారా బీసీ లెక్క తేలితే దాని ఆధారంగా రాజకీయ అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నోడల్ ఏజెన్సీగా ఉన్న ప్రణాళిక శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ సర్వే జరిగే రెండు నెలల పాటు ఇతర శాఖల నుంచి పలువురిని డిప్యుటేషన్ మీద తీసుకోనున్నట్లు తెలిసింది. సర్కారు నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

## -కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి, పాఠశాలలు సందర్శించాలి -మెస్ చార్జీల పెంపుపై త్వరితగతిన కసరత్తు పూర్తి చేయండి -ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు



**తెలంగాణ కెరటం ఉమ్మడి మహబూబ్నగర్ ప్రధాన ప్రతినిధి**

మంగళవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం.. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (%టూవీ% ) వినియోగం పెంచండి, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్ల వినియోగాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఉండాలి, ప్రతిరోజు ఒక పాఠశాలను పరిశీలించాలి, వెళ్ళామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు నివేదిక ఇవ్వాలని అన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుంది అన్నారు. ప్రధానంగా అద్దె భవనాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి ఒప్పందం మేరకు విద్యాసంస్థ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా నేను వెంటనే చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. అద్దె భవనాల కిరాయి బిల్లుల పెండింగ్లపై సమీక్షించి.. నిధుల విడుదలకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందించాం, వారు విజిట్ చేసిన సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలపై నేరుగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శిలనే ప్రశ్నిస్తారన్న విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని తెలిపారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోని విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఓ నిర్ణయం తీసుకున్నాం. ఈ క్రమంలో సంబంధిత అధికారులు సమావేశమై అన్ని రకాల అంశాలను పరిశీలించి మెస్ ఛార్జీల పెంపుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్స్, టూటర్ల చార్జీల పెంపు పైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రటరీలు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు

**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృ దేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలూ నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**









పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %ా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన కృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. కృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన కృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.

### దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. కృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ కృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ది కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.

### ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం కృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.

### సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని కృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.

### అలంపురం ఆలయాలు

అలంపురం సమీపంలో కృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో కృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి. ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో కృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్టించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి ఆనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు. హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

### శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో కృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాదని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిధిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి .

## పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్న మహిళ.




**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 15:**మెదక్ జిల్లా చిన్న శంకరం పేట కు చెందిన విభూతి యాదమ్మ (50) తన ఇంటి వద్ద ఉండగా శంకరంపేట కు చెందిన మాల్తూన్ రాములు అనే వ్యక్తి యాదమ్మ చేయిపట్టి గుంజి అసభ్యంగా ప్రవర్తించడంతో తన పరువు పోయిందని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. గమనించి న కుటుంబీకులు చికిత్స నిమిత్తం నార్సింగ్ మండలం కేంద్రంలోని చారి హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళగా డాక్టర్ పరీక్షించి అప్పటికే వైద్యులు తెలిపారు. ఈ మేరకు చిన్న శంకరంపేట పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని రామాయంపేట ప్రభుత్వ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు అన్ని విధాల దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 33,వ వార్డులో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా...



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15:** కామారెడ్డి పట్టణంలోని 33,వ వార్డులో లిమున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా పరిశీలించారులి కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య నీటి సమస్య ఉంది అని తెలియజేయడంతో, వెంటనే స్పందించి దగ్గరుండి డ్రైనేజ్ క్లీనింగ్, చెత్త, క్లీన్ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్, ఎస్సై, పర్వేజ్, జవాన్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులో ఐదు కిలోల కంతి...

## -ఆపరేషన్ చేసి తొలగించిన జనరల్ సర్జన్ డాక్టర్ రాజమౌళి....





**తెలంగాణ కెరటం జనగామ అక్టోబర్ 15** జనగామ జిల్లా కొడకండ్ల మండలం, గ్రామం మొండ్రాయికి చెందిన ఇటుకల తబిత (వయస్సు47). థామస్ భార్య గత కొంతకాలంగా అనారోగ్యముతో బాధపడుతూ... రవళి నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ కి వచ్చి వైద్య పరీక్షల కోసం డాక్టర్ ని సంప్రదించగా వెంటనే పేషెంట్స్ దగ్గరికి వెళ్లి చూసి రక్త పరీక్షలు , స్కానింగ్లు, ఎక్స్ రేలు , ఈసీజీలు కావలసిన అన్ని దగ్గర ఉండి... పరీక్షలు చేయించి స్కానింగ్ ప్రకారము కడుపులో కంతి ఉందని, కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్ చెప్పడం జరిగింది... లేనియెడల ప్రాణానికి హాని ఉంటుందని.కుటుంబ సభ్యులకు తెలపడంతో అన్ని విధాల ఆపరేషన్ చేసుకోవడానికి ఒప్పుకున్నారు. రవళి నర్సింగ్ హెూమ్ హాస్పటల్లో ఉదయం 8 గంటల ప్రాంతాన ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న కంతిని బయటికి చేశారని డాక్టర్ తెలిపారు. దాదాపు బరువు 5కిలోల 100 గ్రాములు ఉందని, డాక్టర్ రఘు అనస్తిసియా పర్యవేక్షణంలో డాక్టర్ సిహెచ్ రాజమౌళి సర్జన్ ఆపరేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాలా ప్రభాకర్, అల్లిసేరివు శ్రీనివాస్, అల్వాల రమేష్, కుంట మల్లేష్, హాస్పిటల్ స్టాపు, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు వాడే మందులు నాణ్యమైనవేనా? గుర్తించడం ఎలా



పారాసెటమాల్, పాన్-డి, గ్లైసిమెట్ సహా కొన్ని కంపెనీలు తయారుచేసిన 48 ఔషధాలు నాణ్యత ప్రమాణాలకు తగినట్లు లేవని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్(సీడీఎస్‌సీఓ) తన నెలవారీ జాబితాలో పేర్కొంది.సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ప్రతి నెలా నాసిరకం మందుల జాబితాను ప్రచురిస్తుంది.ఆగస్ట్‌లో ప్రచురించిన జాబితాలో ప్రజలు ఎక్కువగా ఉపయోగించే పారాసెటమాల్, పాన్ -డి సహా 48 ఔషధాలు ఉన్నాయి.కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ తయారుచేసిన పారాసెటమాల్ ఐపీ 500 ఎంజీ ట్యాబ్లెట్లు, అల్‌కెమ్ హెల్త్ సైన్సెస్ తయారు చేసిన పాన్- డి, ప్యూర్ అండ్ క్యూర్ తయారు చేసిన మాంటైర్ ఎల్‌సీ కిట్, స్కాట్-ఎడిల్ ఫార్మాసియా తయారు చేసిన గ్లైసిమెట్ సహా 48 మందులు ఈ జాబితాలో ఉన్నాయి. నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ(ఎన్ఎస్‌క్యూ) కేటగిరీలో వీటిని పేర్కొన్నారు.సన్ ఫార్మా, టొరెంట్ సహా పలు పేరున్న ఫార్మా కంపెనీలు ఈ జాబితాలో తమ సంస్థల పేరిట ఉన్న మందులు తాము తయారుచేసినవి కానీ, అవన్నీ తమ సంస్థల పేరుతో మార్కెట్లో ఉన్న నకిలీ మందులు అని తెలిపాయి.ప్రకటించిన బరువు కంటే తక్కువ ఉండటం.. భౌతిక రూపం, ట్యాబ్లెట్లలో కలిపిన పదార్థాలు వంటివి పరిగణనలోకి తీసుకుని వాటి ప్రమాణాలను నిర్ధరిస్తారు.రూపం, తయారీలో వాడిన పదార్థాలు, మాత్రలు వేసుకున్న తరువాత శరీరంలోకి ఎలా కలిసిపోతుంది లాంటి అంశాల ఆధారంగా వాటిని ప్రమాణాలు లేనివిగా గుర్తించారు.

'నాన్ స్టాండర్డ్ క్వాలిటీ'గా ప్రకటించిన ఔషధాల తయారీదారులను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం- 2008 ప్రకారం ప్రాసిక్యూట్ చేయవచ్చు.ఈ చట్టం ప్రకారం నేరం రుజువైతే 10 ఏళ్ల జైలు శిక్ష నుంచి యావజ్జీవ కారాగార శిక్ష వరకు విధించవచ్చు.ఈ శిక్షలకు అదనంగా కనీసం రూ. 10 లక్షలు లేదా నాన్ స్టాండర్డ్ క్వాలిటీ డ్రగ్స్ విలువకు మూడు రెట్ల మొత్తం జరిమానా విధించొచ్చు. ఇందులో ఏది ఎక్కువ మొత్తం అయితే అంత జరిమానా విధిస్తారు. ప్రస్తుతం వెల్లడించిన జాబితాలో ఎమాక్సిలిన్, పొటాషియం క్లావులనేట్ మాత్రలు %ఖా% (క్లావమ్ 625), ఎమాక్సిలిన్, పొటాషియం క్లావులనేట్ మాత్రలు (మెక్స్‌క్లావ్ 625).. అజీర్తి సమస్యలకు వాడే పాంటప్రజోల్-డోంపెరిడోన్ క్యాప్సూల్ ఐపీ (పెన్- టి)కి సంబంధించిన మందులు ఉన్నాయి.మార్కెట్‌లో ఒక ప్రత్యేక బ్యాచ్‌కు సంబంధిచిన ఈ ఔషధాల శాంపిళ్లు ప్రమాణాల నిర్ధరణ పరీక్షలలో విఫలమయ్యాయి.జ్వరం, అజీర్తి వంటి సమస్యల నివారణకు సాధారణంగా వాడే మందులు ప్రమాణాలకు అనుగుణంగా లేవనే వార్తలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి.

'నేను పదేళ్లుగా మధుమేహానికి మందులు వాడుతున్నాను. అవి నాణ్యమైనవి కాకపోతే ఎలా' అని చెన్నైలోని కొలత్తూరులో నివసించే శంకరన్ ప్రశ్నించారు.'డాక్టర్ రాసే మాత్రలే సురక్షితమైనవి కాకపోతే ఏం చేయాలి" అని అని చెన్నైలోని అరుంబాక్కంకు చెందిన ఉషారాణి అన్నారు.నాణ్యత ప్రమాణాలు లేని ఔషధాలు వాడటం వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. నాణ్యత ఉన్న మందుల ప్రభావం ఎలా ఉంటుంది? ప్రమాణాలు లేని ఔషధాలను ఎలా గుర్తించాలి? అనే అంశాలపై డాక్టర్ చంద్రశేఖర్ కొన్ని వివరాలు అందించారు.నిర్ణీత పదార్థాలు లేని, ఉండాల్సినంత స్థాయిలో లేని ఔషధాలు ఫలితాలను ఇవ్వవు. ఇలాంటివి ఎక్కువకాలం వాడితే అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.మధుమేహం, అధిక రక్తపోటు లాంటి సమస్యలకు నిత్యం మందులు తీసుకునే రోగులు తాము వాడే మందులను ఎప్పటికప్పుడు డాక్టర్‌కు చూపించడం అవసరం.

మందుల షాపు నుంచి ఔషధాలు కొనేటప్పుడు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్(ఐఎస్ఓ) కానీ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గుడ్ హెల్త్ ప్రాక్టీసెస్ (డబ్ల్యూహెచ్ఓ జీహెచ్‌పీ) సర్టిఫికేషన్ ప్రకారం ప్యాకింగ్ చేశారా అనేది చూడాలి. ఇవి నాణ్యతకు చిహ్నాలు.గడువు తీరిపోవడానికి దగ్గరగా ఉన్న ఔషధాలను కొనకపోవడమే మంచిది.కొన్ని ఔషధాలు సరైన పద్ధతిలో స్టోర్ చెయ్యకపోతే వాటి ప్రభావాన్ని కోల్పోతాయి.ఇలాంటి పరీక్షలు సాధారణమేనని.. నాణ్యత లేనివి అయినంత మాత్రాన ప్రాణాలకు ప్రమాదం ఉండదని వారు పేర్కొంటున్నారు.ఔషధాల తయారీలో చిన్న చిన్న పొరపాట్లు వాటిని నాసిరకంగా వర్గీకరించడానికి దారితీస్తాయని, ఇటువంటి కఠినమైన నియంత్రణలు భారతదేశంలో మందుల నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయని పేర్కొన్నారు."ఐదు సెకన్లలో నోటిలో కరిగిపోవాల్సిన మందు ఆరు సెకన్ల సమయం తీసుకుంటే అది నాసిరకంగా పరిగణిస్తారు" అని తమిళనాడు కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రమేష్ చెప్పారు.చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో జనరల్ ప్రాక్టీషనర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అశ్విన్ ఔషధాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు."కొన్ని మందుల దుకాణాల్లో 80 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తుంటారు. 100 రూపాయల విలువ చేసే వస్తువును ఎవరైనా 20 రూపాయలకు ఎలా అమ్మగలరు? చాలా చోట్ల గడువు ముగిసి మూడు నెలలు దాటిన ఔషధాలను కూడా పెద్ద మొత్తంలో కొని తక్కువ ధరలకు అమ్ముతున్నారు. మందుల ప్యాకింగ్ సరిగ్గా లేకపోయినా.. సక్రమ పద్ధతుల్లో నిల్వ చేయకపోయినా, గడువు తీరే సమయం దగ్గర పడే కొద్దీ వాటి సామర్థ్యం తగ్గిపోతుంది. సెలైన్ బాటిళ్ల వంటి వాటిలో బ్యాక్టీరియా పెరుగుతుంది. రవాణా చేసేటప్పుడు ఇన్సులిన్‌ను 6 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలి. కానీ చాలా మంది దీనిని పాటించరు.ఆన్‌లైన్‌లో ఇన్సులిన్ కొనవద్దని నేను నా రోగులకు సలహా ఇస్తుంటాను. అది నీళ్లతో సమానం" అని డాక్టర్ అశ్విన్ చెప్పారు.నాణ్యమైన మందులు, నకిలీ మందుల మధ్య తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి చాప్టర్ ఆఫ్ ఇండియన్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఛైర్మన్ జయశీలన్."సాధారణంగా పరీక్షించిన నమూనాల్లో 3 నుంచి 5 శాతం నాన్ స్టాండర్డ్ క్వాలిటీవి ఉంటాయి, కేవలం 0.01 శాతం నమూనాలు మాత్రమే నకిలీవి ఉంటాయి. ఎన్ఎస్‌క్యూగా తేలితే ఆ బ్యాచ్ మందులను వెంటనే రీకాల్ చేస్తారు. ఇది అమెరికా లాంటి దేశాల్లో కూడా జరుగుతుంది. ఇలాంటి ఔషధాల వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలేమీ రావు" అని జయశీలన్ అన్నారు.ఉత్పత్తుల సరఫరా గొలుసును నిశితంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. 'తయారీదారు ఉత్పత్తి చేసే మందులను ఫార్మసీల్లో నిర్ణీత ఉష్ణోగ్రతలో నిల్వ చేయకపోవచ్చు. ఉత్పత్తి అయిన 12 నెలల తరువాత ఉత్పత్తులను పరీక్షించినప్పుడు, అవి నాణ్యత పరీక్షలో విఫలం కావచ్చు' అన్నారు."భారత దేశాన్ని 'ఫార్మసీ ఆఫ్ ద వరల్డ్' గా పిలుస్తారు. అమెరికాలో ఉపయోగించే మందుల్లో 40 శాతం, యూరప్ దేశాల్లో వినియోగించే మందుల్లో 25 శాతం భారత్‌లోనే తయారవుతాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకు అవసరమైన ఔషధాల కోసం భారత్‌పై ఆధారపడ్డాయి. భారత్ దేశానికి అత్యధిక ఆదాయం తీసుకు వస్తున్న రంగాల్లో ఫార్మా నాలుగో స్థానంలో ఉంది" అని జయశీలన్ అన్నారు.ప్రజలు ఫార్మసిస్ట్ ఉన్న మెడికల్ షాపుల్లో మాత్రమే ఔషధాలు కొనుగోలు చేయాలి. అర్హత ఉన్న ఫార్మసిస్టులు ఔషధాల గురించి రోగులకు అవగాహన కల్పించాలి.

ఆ మందు ఎప్పుడు వేసుకోవాలి, ఎంత వేసుకోవాలి, డోస్ ఎంత, సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా అనేది వివరించాలి.%ఫొటో క్యాప్షన్,అమెరికాలో ఉపయోగించే మందుల్లో 40 శాతం, యూరప్ దేశాల్లో వినియోగించే మందుల్లో 25 శాతం భారత్‌లోనే తయారవుతాయి

సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ప్రకటించిన జాబితాలో ప్రమాణాలు లేనివిగా ప్రకటించిన ఔషధాలు నకిలీవని, వాటిని తాము ఉత్పత్తి చేయలేదని ఫార్మా సంస్థలు సన్ ఫార్మా, టొరెంట్ ఫార్మా ప్రకటించాయి."మా సంస్థ ఈ ఆరోపణల మీద దర్యాప్తు జరిపింది. పల్మోసిల్ (సిల్డెనాఫిల్ ఇంజెక్షన్) బ్యాచ్ నంబర్ %ఖఖీూ%0300, పాంటాసిడ్ (పాంటప్రజోల్ టాబ్లెట్స్ ఐపి), బ్యాచ్ నంబర్ %ూ×ణ2041ూ%, ఉర్సోకాల్ 300 (ఉర్సోడాక్సికోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఐపి), బ్యాచ్ నంబర్ %+జు1350ూ% ఔషధాలు నకిలీవి" అని సన్ ఫార్మా ప్రతినిధి పీటీఐ వార్తా సంస్థతో చెప్పారు.రోగుల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు సన్ ఫార్మా తెలిపింది. కొన్ని ప్రముఖ ఔషధ బ్రాండ్లపై క్యూఆర్ కోడ్ లేబుల్స్ ముద్రించారు. ఈ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా రోగులు ఔషధాల ప్రామాణికతను సులభంగా తెలుసుకోవచ్చని కంపెనీ తెలిపింది.సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ప్రకటించిన జాబితాలో ఉన్న షెల్కాల్ - 500 నకిలీవని గుర్తించినట్లు టొరెంట్ ఫార్మా చెప్పిందని ఆంగ్ల దినపత్రిక ది హిందూ రాసింది.తమ సంస్థ తయారు చేసిన అసలైన షెల్కాల్ 500 ఔషధాన్ని గుర్తించేందుకు వీలుగా క్యూ ఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు టొరెంట్ ఫార్మా తెలిపింది. సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ స్వాధీనం చేసుకున్న నమూనాల్లో ఈ కోడ్‌లు లేవని తెలిపింది.తాము పరీక్షించిన అంశాలతో కూడిన నివేదిక, అధికారిక స్పందనను సమర్పించినట్లు టొరెంట్ ఫార్మా పేర్కొంది.ఔషధాలు, వాటి నాణ్యత ప్రమాణాలు లాంటివి చాలా తీవ్రమైన అంశాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జయలాల్ అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు."అనేక పశ్చిమ దేశాల్లో అనుసరిస్తున్నట్లుగా షధాల తయారీ నుంచి అవి పేషంట్‌కు చేరే వరకు నిరంతర పర్యవేక్షణ అవసరం. ఇష్టం వచ్చినట్లు మందులు అమ్మకుండా ప్రిస్క్రిప్షన్ ఆడిట్ జరగాలి. ప్రభుత్వ సంస్థలు ఎల్ వన్( తక్కువ ధరకు అందిస్తామని టెండర్ వేసిన సంస్థల నుంచి ఔషధాలు సేకరించే పద్ధతి) ఆధారంగా మందులు కొంటాయి. అందువల్ల ప్రభుత్వ రంగంలోని సరఫరా వ్యవస్థల్లోకి నకిలీ మందులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది" అని ఆయన చెప్పారు.

ఫొటో క్యాప్షన్,ఆన్‌లైన్ ఔషధాల అమ్మకాలు పెరగడం వల్లనే నకిలీ ఔషధాల సంఖ్య పెరుగుతోందని తమిళనాడు ఔషధ విక్రేతల సంఘం అధ్యక్షుడు నటరాజ్ అన్నారు.ఏదైనా ఒక ఔషధం నకిలీదని గుర్తించినప్పుడు వెంటనే దానిపై దర్యాప్తు చేపట్టాలి. అది ఎక్కడ నుంచి వచ్చింది. దాన్ని హోల్‌సేల్‌లో ఎవరు అమ్మారు. ఎవరు తయారు చేశారు లాంటి అంశాలన్నీ తేల్చాలి" అని తమిళనాడు డ్రగ్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెప్పారు.

"దర్యాప్తుకు ముందు, షాపుల నుంచి అలాంటి ఔషధాల్ని తొలగించాలి. వాటిని ఎవరు తయారు చేశారో గుర్తిస్తే, తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవచ్చు. అ తర్వాత ఆ తయారీ సంస్థకు నోటీసు ఇవ్వాలి. వారి నుంచి వివరణ తీసుకోవాలి. ఏదైనా సంస్థ పదే పదే ఇలాంటి తప్పులు చేస్తే వారిపై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ సెక్షన్ 18 ప్రకారం చట్టపరమైన చర్యలు చేపట్టవచ్చు" అని శ్రీధర్ తెలిపారు.ఆన్‌లైన్ ఔషధాల అమ్మకాలు పెరగడం వల్లనే నకిలీ ఔషధాల సంఖ్య పెరుగుతోందని తమిళనాడు ఔషధ అమ్మకాల సంఘం అధ్యక్షుడు నటరాజ్ అన్నారు.

"ఆన్‌లైన్‌లో అమ్మేటప్పుడు, కశ్మీర్‌లోని ఓ వ్యక్తి తమిళనాడులో మందులు అమ్మగలరు. వీటిని సరైన ఫార్మా సంస్థ నుంచే తీసుకున్నారా లేదా అనే దాన్ని పరిశీలించే పరిస్థితి లేదు" అని ఆయన చెప్పారు.

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో భారత్ అలర్ట్.. భారతీయులకు కీలక ఆదేశాలు

ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. నివేదికల ప్రకారం, ఇరాన్ ఇజ్రాయెల్‌పై 200 కంటే ఎక్కువ క్షిపణులను ప్రయోగించింది. ఇరాన్ దాడిపై అమెరికా అంతకుముందే అలర్ట్ చేసింది. ఈ హెచ్చరికను దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న తన పౌరులకు భారతదేశం ఒక సలహా జారీ చేసింది...ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. నివేదికల ప్రకారం, ఇరాన్ ఇజ్రాయెల్‌పై 200 కంటే ఎక్కువ క్షిపణులను ప్రయోగించింది. ఇరాన్ దాడిపై అమెరికా అంతకుముందే అలర్ట్ చేసింది. ఈ హెచ్చరికను దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న తన పౌరులకు భారతదేశం ఒక సలహా జారీ చేసింది. ఈ ముందుజాగ్రత్త సలహాలో అక్కడ నివసిస్తున్న భారతీయులను సురక్షిత ప్రదేశాలలో ఉండాలని భారతదేశం కోరింది.అయితే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో అప్రమత్తమైన భారత్.. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని



రాయబారి కార్యాలయం సూచించింది టెల్‌అవీవ్‌లో జాగ్రత్తగా ఉండాలని భారతీయులకు అలర్ట్ వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం టచ్‌లో ఉందని, అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని భారత్ తెలిపింది. భారతదేశం కూడా హెల్ప్‌లైన్ నంబర్‌ను జారీ చేసింది. ఇజ్రాయెల్‌లో 32 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇరాన్ క్షిపణి దాడికి ముందు పౌరులందరూ బాంబు షెల్టర్లకు వెళ్లినట్లు సమాచారం.ఈ యుద్ధం కారణంగా విమాన రాకపోకలపై కూడా అలర్ట్ అయ్యింది. పశ్చిమాసియా మీదుగా విమానాల రాకపోకలను దేశాలు రద్దు చేసుకుంటున్నాయి. జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానం తిరుగుపయనం అయ్యింది. అలాగే జర్మనీ విమానం హైదరాబాద్ వస్తుండగా మధ్యలోనే వెనక్కి వెళ్లిపోయింది. ఇరాన్ దాడులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌ను రక్షించడంలో, ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకున్న క్షిపణులను కూల్చివేయడంలో సహాయం చేయాలని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ %ఖూ% మిలిటరీని ఆదేశించారు. ఇజ్రాయెల్‌పై క్షిపణులను ప్రయోగించాలని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశించినట్లు ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు గతంలో పేర్కొన్నారు. ఎలాంటి ప్రతీకార చర్యకైనా టెహ్రాన్ పూర్తిగా సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు.

## ఎల్‌వోసీ: భారత్, పాకిస్తాన్‌ల మధ్య 'ఒప్పందం' అక్కడి ప్రజల జీవితాలను ఎలా మార్చింది?





స్థానికులు ఇలా మాట్లాడుకోవడాన్ని ప్రత్యేకంగా మార్చిన అంశం ఒకటుంది. అదేంటంటే ఈ ఇద్దరు వ్యక్తులు భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఉన్న నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ)కు ఇరువైపులా ఉన్న గ్రామాలకు చెందినవాళ్లు.చుట్టూ పర్వతాలతో తరచూ ఉద్రిక్తతలకు నెలవుగా ఉండే ఈ ప్రాంతం భారత్, పాకిస్తాన్ దేశాలను వేరు చేసే సరిహద్దు ప్రాంతం.నియంత్రణ రేఖ ఎల్‌వోసీ వెంబడి ఉన్న కెరాన్, దాని సమీప ప్రాంతాలు రెండు దేశాల మధ్య చాలా ఏళ్లుగా ఉన్న శత్రుత్వానికి సాక్షీభూతాలుగా నిలుస్తున్నాయి.ఈ ప్రాంతంలో తుపాకీ కాల్పులు, మోర్టార్లు, ఫిరంగులను వాడుతూ 594 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగినట్లు 2021లో భారత్ నివేదించింది. ఈ ఘటనల్లో నలుగురు భారత సైనికులు కూడా మరణించారు.

అయితే, ఈ విషయంలో భారత్‌నే తప్పుబట్టింది పాకిస్తాన్. భారత ప్రభుత్వం సొంతంగా సైనికుల మరణాల సంఖ్యను, డేటాను తయారు చేసి ప్రకటించుకుంటోందని ఆరోపించింది.

నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ)కి ఇరువైపులా ఎన్నో ఏళ్లుగా సాగుతున్న ఘర్షణల్లో అనేకమంది పౌరులు గాయపడటం, చనిపోవడం అందరికి తెలిసిన విషయమే.అయితే, 2021లో ఇరు దేశాల సైన్యాల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత....2022 నుంచి 2024 సెప్టెంబర్ మధ్య కేవలం రెండుసార్లు మాత్రమే ఉల్లంఘనలు జరిగాయి.ఈ తగ్గుదల ప్రజల జీవితాలను ఎలా మెరుగు పరిచిందో అక్కడి స్థానికులు, అధికారులతో జరిపిన పలు ఇంటర్వ్యూల ద్వారా మేం గమనించాం.నియంత్రణ రేఖ నుంచి కొన్ని వందల మీటర్ల దూరంలో తుఫైల్ ఒక హోమ్‌స్టేని నడుపుతున్నారు. గతంలో కాల్పుల విరమణ ఉల్లంఘనల కారణంగా ఆయన ఇంటి కప్పు మీద పడిన బుల్లెట్ గుర్తులు ఇప్పటికీ ఉన్నాయి.'ఇక్కడ అనేక కొత్త హోమ్‌స్టేలు తెరుస్తున్నారు' అని తుఫైల్ అన్నారు.ఇటీవలి సంవత్సరాలలో సరిహద్దు పర్యటకాన్ని ప్రోత్సహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు."ఇది మాకు చాలా ప్రయోజనకరంగా ఉంది. ఇంతకుముందు, ఇక్కడ ఇల్లు కట్టుకోవాలనే ఆలోచన ఎవరికీ ఉండేది కాదు" అన్నారు తుఫైల్. కెరాన్‌లో ఇద్రిస్ అహ్మద్ ఖాన్ ఒక షాపు నడుపుతున్నారు. ఈ ప్రాంతం చాలాకాలంగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"నరేంద్ర మోదీ పాలనలో మాత్రమే మాకు పరిస్థితులు మెరుగుపడ్డాయి. కొన్నేళ్లలో మాకు రోడ్లు, విద్యుత్ వచ్చాయి. నేను కూడా ఆయన పార్టీకి ఓటు వేసేవాడిని. కానీ, వాళ్లు ఇక్కడ పోటీ చేయడం లేదు" అని అహ్మద్ అన్నారు.కెరాన్, ఉత్తర కశ్మీర్‌లోని ప్రజలు అక్టోబర్ 1న ఓటు వేయనున్నారు. అయితే, ఇక్కడ పరిపాలన విషయంలో ఖాన్‌లాగా అందరూ సంతోషంగా లేరు. "మాకు కరెంట్ ఉంది. కానీ తరచూ పోతూనే ఉంటుంది. నియంత్రణ రేఖ వెంబడి అవతలి వైపు ఉన్న వారికి రాత్రిళ్లు కనీసం ఒక సెకను కూడా కరెంట్ పోదు. వారి రోడ్లు కూడా బాగున్నాయి. వాళ్లు ఈ సౌకర్యాలన్నీ సమకూర్చుకోగలిగినప్పుడు మనకు మాత్రం ఎందుకు సాధ్యం కాదు?" అని అబ్దుల్ ఖాదీర్ భట్ అనే మాజీ పోలీసు అధికారి ప్రశ్నించారు.సరిహద్దు ప్రాంతాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు.కెరాన్ ఉన్న కుప్వారాలో 2021-22లో 2,217 అభివృద్ధి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 2023-24లో అభివృద్ధి ప్రాజెక్టుల సంఖ్య 3,453కి పెరిగింది. ఈ సంఖ్యను వచ్చే సంవత్సరం 4,061కి పెంచుతామని స్థానిక అధికారులు తెలిపారు.ఇతర సరిహద్దు ప్రాంతాలతో పోల్చితే జమ్మూ కశ్మీర్‌లో కొత్తగా నిర్మించిన సరిహద్దు రోడ్లదే అత్యధిక వాటా అని భారత ప్రభుత్వ డేటా చూపిస్తుంది.

అంతేకాదు, మంజూరైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో దీని వాటా పలు ఇతర సరిహద్దు రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంది."మా యువకులు పరీక్షల కోసం వెళ్లాలి. చాలాసార్లు మంచు కురిసి, రోడ్లు మూతపడుతున్నాయి. మా పిల్లలు ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారు" అని ఆయన అన్నారు.అక్కడ మాట్లాడిన వారిలో చాలామంది నిరుద్యోగం అంశాన్ని ప్రస్తావించారు.

పర్వత ప్రాంతంలో వ్యవసాయం కష్టమని, ఇక్కడ ఉద్యోగాలు కూడా అంతగా లేవని స్థానికులు చెప్పారు."సైన్యం కల్పించే పోర్టర్ ఉద్యోగాలపైనే మా జీవనోపాధి ఆధారపడి ఉంటుంది. ఎంతమంది ఉపాధి పొందవచ్చనే దానిపై పరిమితులు ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో యువతలో డ్రగ్స్ వినియోగం కూడా చూస్తున్నాం. యువకులు సరైన మార్గంలో నడిచేలా కృషి చేశాం. కానీ సమస్య అలాగే ఉంది" అని షేక్ అన్నారు.ఈ ప్రాంతం కొన్ని సంవత్సరాలుగా మిలిటెంట్ కార్యకలాపాలకు నిలయంగా ఉంది. ఫలితంగా ఇప్పటికీ సెక్యూరిటీ చెక్ పోస్టులున్నాయి. ఇక్కడకు రావడం అంత సులభం కాదు.ఈ ప్రాంతానికి వెళ్లాలంటే ముందుగా పాస్ తీసుకోవాలి. అది ఉన్నా కూడా భద్రతా సిబ్బంది గుర్తింపు పత్రాలను అడుగుతారు. మా వాహనం సామగ్రిని కూడా పదేపదే తనిఖీ చేశారు.సీమరి గ్రామంలో నహీదా పర్వీన్‌ని మేం కలిశాం. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఈమె ఏదో ఒక రోజు తాను టీచర్ కావాలని కోరుకుంటున్నారు."ఇక్కడ ప్రైవేట్ పాఠశాలను ప్రారంభించేలా సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాలాంటి చదువుకున్న అమ్మాయిలు అక్కడ బోధించవచ్చు. ఇక్కడ మాకు ఒక్క పాఠశాల కూడా లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు" అని నహీదా పర్వీన్ అన్నారు. ఎన్నికల్లో ఓటు వేయాలని భావిస్తున్నట్లు మాతో మాట్లాడిన చాలామంది అన్నారు.

"ప్రతి ఇంటికి ఒక నాయకుడు అవసరం. ప్రస్తుతం ఎవరూ కశ్మీర్ కోసం నిలబడటం లేదు. మాకు ఎవరైనా నాయకుడు ఉంటే పరిస్థితులు మెరుగుపడతాయని అనుకుంటున్నా" అని అబ్దుల్ అజీజ్ లోనే అనే స్థానికుడు అన్నారు.మేం చివరిగా వెళ్లింది మాచిల్ లోయ. ఇది తంగ్‌ధార్‌కు ఈశాన్యంగా 100 కి.మీ. దూరంలో నియంత్రణ రేఖ సమీపంలో ఉంది.ఈ గ్రామంలో ప్రభుత్వం బాంబు షెల్టర్లను నిర్మించింది. మేము ఒకదాని దగ్గరికి వెళ్లి చూశాం. ఇది కాంక్రీటుతో తయారైంది. ఇప్పుడు దాన్ని వాడటం లేదు. తలుపులు తుప్పు పట్టాయి, కానీ పని చేస్తున్నాయి."ఈ గ్రామంలో 1,000 మందికి పైగా ఉంటున్నాం. కానీ, ఈ షెల్టర్‌లో 100 మంది వరకే పడతారు" అని అక్కడి స్థానికుడు ఒకరు చెప్పారు.మాచిల్‌కు ఇటీవలే విద్యుత్ సౌకర్యం వచ్చింది.కరెంటు రావడం వల్ల ఎక్కువసేపు చదువుకుంటున్నానని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సానియా అన్నది. ఐఏఎస్ అధికారి కావాలనేది తన కల అని ఆమె చెప్పింది."ఆ రోజులను మాలో ఎవరూ మరచిపోలేదు. శాంతి కొనసాగాలని ఆశిస్తున్నాం" అని ఉపాధ్యాయుడు అబ్దుల్ హమీద్ షేక్ అన్నారు.కెరాన్, సీమరిలలో మొబైల్ నెట్‌వర్క్ లేదని అక్కడి యువకులు అన్నారు."నా హోమ్‌స్టే కోసం వెబ్‌సైట్ ఉంది. దీని గురించి యూట్యూబర్లు, వ్లాగర్లు ప్రచారం చేస్తారు" అని తుఫైల్ అన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక TELUGU DAILY NEWS PAPER
బుధవారం 16 అక్టోబర్ 2024

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు.

కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందర్భంగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.



**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

## అద్భుతమైన పోస్టల్ సేవింగ్స్ స్కీమ్..

# నెలకు రూ.5 వేల ఆదాయం



ప్రతి వ్యక్తికి పొదుపు తప్పనిసరి. మీకు పొదుపు లేకపోతే మీరు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే ప్రజలు పొదుపు గొప్పతనాన్ని గ్రహించి పొదుపు చేయడం ప్రారంభించారు. పొదుపు ఎంత ముఖ్యమో సురక్షిత పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడం కూడా అంతే ముఖ్యం.

ందుకోసం ప్రభుత్వం పలు పొదుపు పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ప్రధానమైనది పోస్టల్ సేవింగ్స్ పథకాలు. పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం వివిధ పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాలు సురక్షితంగా ఉండటమే కాకుండా మంచి రాబడిని పొందడంలో కూడా సహాయపడతాయి. అందుకే చాలా మంది వ్యక్తులు ఈ పథకాలలో పెట్టుబడి పెడతారు. ఈ సందర్భంలో అటువంటి పోస్టల్ పొదుపు పథకాన్ని వివరంగా చూద్దాం.

%ఈ పథకం ప్రభుత్వం అమలు చేస్తున్న గొప్ప పొదుపు పథకం. మీరు ఈ పథకంలో కనీసం రూ.1,000 నుండి డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఒక్కో వ్యక్తి గరిష్ట పరిమితి రూ. 9 లక్షలు. ఇది ఉమ్మడి ఖాతా అయితే మీరు రూ.15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్ ప్రస్తుతం 7.4% వడ్డీని అందిస్తోంది.

మీరు ఈ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తే వచ్చే 5 సంవత్సరాల పాటు పెట్టుబడి మొత్తంపై మీకు వడ్డీ లభిస్తుంది. ఒక్కసారి ఇన్వెస్ట్ చేసిన తర్వాత ఎలాంటి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. సెక్షన్ 80% కింద పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి రూ. 1.50 లక్షల వరకు పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. నెల నెలా పెట్టుబడి పెట్టలేని వారికి ఈ ప్లాన్ అనువైనది. ఉదాహరణకు మీరు ఈ పథకంలో రూ.8,00,000 పెట్టుబడి పెట్టారని అనుకుందాం. సరిగ్గా 5 సంవత్సరాల తర్వాత మీకు నెలకు రూ.4,933 చెల్లించబడుతుంది. అంటే మీరు ఈ పథకం వడ్డీ నుండి వచ్చే 5 సంవత్సరాల వరకు ఆదాయాన్ని పొందుతారు

# వ్యాపారం

## బంగారం ప్రియులకు గుడ్ న్యూస్..




వాటర్ ఏటీఎం గురించి కూడా తెలుసు. మొబైల్ ఎటీఎం, మొబైల్ బుక్ వ్యాన్, మొబైల్ మెడికల్ హెల్త్ చెకప్, మొబైల్ డీజిల్, పెట్రోల్ వ్యాన్‌ల గురించి కూడా తెలుసు..! అయితే మొబైల్ గోల్డ్ వ్యాన్ గురించి తెలుసా..? తాజాగా అందుబాటులోకి వచ్చిన మొబైల్ గోల్డ్ వ్యాన్ గురించి తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!

అంది వస్తున్న ఆధునిక టెక్నాలజీ సహాయంతో సౌకర్యాలన్నీ మన చెంతకే వస్తున్నాయి. ఏదైనా వస్తువులు కొనాలన్నా.. అమ్మాలన్నా.. ఆయా షాప్‌ల వద్దకే వెళ్లి క్రయ.. విక్రయాలు జరిపేవారు. కానీ ఇటీవల కాలంలో ఈ కామర్స్ వ్యవస్థ వచ్చాక, కంటిని నచ్చిన వస్తువు కొంటే చాలు.. క్షణాల్లో మన ముంగిటకు వచ్చేస్తున్నాయి. అలాగే ఏటీఎంలా మాదిరిగా అన్ని వస్తువులు, సేవలు కూడా మొబైల్ వ్యాన్ రూపంలో వస్తున్నాయి. గుండు సూది నుంచి గోల్డ్ వస్తువుల దాకా..! ముఖ్యంగా భారతీయులు బంగారానికి ఇచ్చే ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అందుకే బంగారం అమ్మకం, కొనుగోళ్ల కోసం గోల్డ్ షాప్ల వద్దకే వెళ్లాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మొట్టమొదటిసారి బంగారం కొనుగోలు చేసే మొబైల్ వాహనాన్ని వ్యాల్యూ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేసింది. బులియన్ వ్యాపారంలో 120 ఏళ్ల అనుభవం ఈ సంస్థ మొబైల్ గోల్డ్ వ్యాన్ నిర్వహిస్తోంది. అవసరాల కోసం బంగారం అమ్మాలనుకునే వారు బంగారం షాప్ కు వెళ్లకుండా ఈ మొబైల్ వ్యాన్ వద్దకే వెళ్లి విక్రయించుకోవచ్చు. అమ్మకానికి తెచ్చిన బంగారం నాణ్యతను పరీక్షించి, అధిక విలువ కోసం బంగారం కరిగించి, తక్షణమే ఈ మొబైల్ గోల్డ్ వ్యాన్ వద్ద డబ్బు పొందవచ్చు. ఒకే వేళ బంగారం కొనుగోలు చేయాలనుకునే వారు కూడా ఈ మొబైల్ గోల్డ్ వ్యాన్ వద్ద బంగారాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలు ప్రక్రియలన్నీ వాహనంలో ఏర్పాటు చేశారు. లోన్‌లో ఉన్న బంగారాన్ని తామే విడిపించి మార్కెట్ ధరకు కోనుగోలు చేసి గరిష్ట ధర కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. బులియన్ వ్యాపారంలో ఉన్న వ్యాల్యూ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాప్స్ గోల్డ్ అనుబంధ సంస్థ. క్యాప్స్ గోల్డ్ రిటైల్ జ్యూవెలరీ, జ్యూవెలరీ తయారీ, గోల్డ్ రీఫైనరీ సేవలు అందిస్తోంది. గత ఏడాది మొబైల్ గోల్డ్ వ్యాన్ ను ప్రారంభించి హైదరాబాదు మహానగరంలోని బంజారాహిల్స్, సికింద్రాబాద్, ఉప్పల్, కూకట్‌పల్లి తోపాటు ఇటీవల చింతల్ ప్రాంతాలకు కూడా సేవలను విస్తరించారు. వినియోగదారులకు మెరుగైన మరిన్ని సేవలు అందించేందుకు వాల్యూ గోల్డ్ గ్రామాలకు విస్తరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే రెండు జిల్లాల్లో మొబైల్ గోల్డ్ వ్యాన్ సేవలు అందించామని, అక్టోబర్ 23వ తేదీ వరకు నల్లగొండ, మిర్యాలగూడలో మొబైల్ గోల్డ్ వ్యాన్ ద్వారా సేవలు అందిస్తామని వాల్యూ గోల్డ్ అధినేత అభిషేక్ చందా తెలిపారు.

## టీమిండియా ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్..

# షాకింగ్ న్యూస్ చెప్పిన రోహిత్ శర్మ



ప్రపంచ కప్‌లో కాల్లి గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కోలుకోవడంపై భారత టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఈ నెలలో న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న టెస్టు సిరీస్‌లో షమీ రాణిస్తాడా లేదా అనేది డౌంట్‌గా ఉందని రోహిత్ పేర్కొన్నాడు. "నిజం చెప్పాలంటే, ఆస్ట్రేలియా సిరీస్ కోసం షమీని తీసుకోవాలను కోవట్లేదు..అతనికి మోకాళ్లలో వాపు వచ్చింది. ప్రస్తుతం అతను డాక్టర్లు, ఫిజియోలతో (నేషనల్ క్రికెట్ అకాడమీ)లో ఉన్నాడు" అని హిట్ మ్యాన్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫ్యాన్స్‌కి బ్యాడ్ ప్రపంచ కప్‌లో కాల్లి గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కోలుకోవడంపై భారత టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఈ నెలలో న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న టెస్టు సిరీస్‌లో షమీ రాణిస్తాడా లేదా అనేది డౌంట్‌గా ఉందని రోహిత్ పేర్కొన్నాడు. "నిజం చెప్పాలంటే, ఆస్ట్రేలియా సిరీస్ కోసం షమీని తీసుకోవాలనుకోవట్లేదు..అతనికి మోకాళ్లలో వాపు వచ్చింది. ప్రస్తుతం అతను డాక్టర్లు, ఫిజియోలతో %చీజూా% (నేషనల్ క్రికెట్ అకాడమీ)లో ఉన్నాడు" అని హిట్ మ్యాన్ చెప్పుకొచ్చాడు. నవంబర్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన %వాణ×% ప్రపంచ కప్ ఫైనల్ నుండి షమీ ఆడలేదు. ఫిట్‌నెస్ పెండింగ్‌లో ఉన్నందున, అతను 2023 డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాలో జరిగే భారత రెండు టెస్టుల పర్యటన కోసం జట్టులో చేరుతాడని తెలుస్తుంది. అయితే, షమీ పర్యటనకు బీసీసీఐ వైద్య బృందం క్లియర్ చేయలేదు. భారత్ ప్రస్తుతం %ఔెజ% స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. మొత్తం ఎనిమిది టెస్టులు ఆడటానికి మిగిలి ఉన్నాయి కివీస్‌తో స్వదేశంలో మూడు, ఆస్ట్రేలియాలో ఐదు ఉన్నాయి. ఫైనల్ వచ్చే ఏడాది జూన్‌లో జరగనుంది. ఆస్ట్రేలియా టూర్‌కు ఇండియా ఎ అంచనా జట్టు: రుతురాజ్ గైక్వాడ్ (సీ), అభిమన్యు ఈశ్వరన్, శ్రేయాస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్, నితీష్ కుమార్ రెడ్డి, సాయి సుదర్శన్, రికీ భుయ్, ఇషాన్ కిషన్ (డబ్ల్యూకే), అభిషేక్ పోరెక్ (డబ్ల్యూకే), మానవ్ సుత్ , తనుష్ కోటియన్, హర్షిత్ రాణా, యష్ దయాల్, ప్రసిద్ధ్ కృష్ణ, ముఖేష్ కుమార్

# క్రీడలు

## న్యూజిలాండ్‌కు దెబ్బ మీద దెబ్బ..

# కివీస్‌కు వరుస షాక్‌లు..!



న్యూజిలాండ్ రైట్ ఆర్మ్ పేసర్ బెన్ సియర్స్ మోకాలి గాయం కారణంగా భారత్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు దూరమయ్యాడు. న్యూజిలాండ్ ఇటీవల శ్రీలంక పర్యటన సందర్భంగా ఎడమ మోకాలికి నొప్పి రావడంతో సియర్స్ భారత్‌కు రావడం ఆలస్యమైంది. అతను ఆడటానికి క్లియర్ అవుతాడనే ఆశతో వైద్యులతో చికిత్స కూడా తీసుకున్నాడు. "అయితే, వైద్య సలహాను అనుసరించి, అతనిని సిరీస్ నుండి తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ తెలిపింది. %న్యూజిలాండ్ రైట్ ఆర్మ్ పేసర్ బెన్ సియర్స్ మోకాలి గాయం కారణంగా భారత్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు దూరమయ్యాడు. న్యూజిలాండ్ ఇటీవల శ్రీలంక పర్యటన సందర్భంగా ఎడమ మోకాలికి నొప్పి రావడంతో సియర్స్ భారత్‌కు రావడం ఆలస్యమైంది. అతను ఆడటానికి క్లియర్ అవుతాడనే ఆశతో వైద్యులతో చికిత్స కూడా తీసుకున్నాడు. "అయితే, వైద్య సలహాను అనుసరించి, అతనిని సిరీస్ నుండి తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ తెలిపింది.

అతని స్థానంలో జాకబ్ డఫీని తీసుకున్నారు. అన్‌క్యాప్ చేయని 30 ఏళ్ల ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ బుధవారం భారతదేశానికి బయలుదేరనున్నారు. డఫీ ఇప్పటివరకు కివీస్ తరఫున ఆరు వన్డేలు. 14 టీ20లు ఆడాడు. 102 ఫస్ట్ క్లాస్ ఔటింగ్‌లలో 299 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ ప్రధాన కోచ్ గ్యారీ స్టెడ్ మాట్లాడుతూ.. "స్వదేశీ వేసవిలో తన టెస్ట్ కెరీర్‌ను బలంగా ప్రారంభించినా బెన్ గాయం కారణంగా భారత్ టెస్ట్ సిరీస్‌కు దూరం కావడం నిరాశకు గురి చేసే విషయమన్నారు. జాకబ్ ఇటీవల కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్‌కు ఆడిన అనుభవం ఉందని, బ్లాక్‌క్యాప్‌ల కోసం వైట్-బాల్ క్రికెట్‌లో అతని ప్రదర్శనలు ఎల్లప్పుడూ ఆకట్టుకుంటాయని, జట్టు విజయానికి అతడు కృషి చేస్తాడని ఆశిస్తున్నట్లు స్టెడ్ పేర్కొన్నారు. ఇప్పటికే స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ గాయం కారణంగా మొదటి టెస్టు ఆడటం లేదు.

# పుష్ప 2 - గేమ్ ఛేంజర్ హిందీ హక్కులు అతడికే



పుష్ప 2 – గేమ్ ఛేంజర్ హిందీ హక్కులు అతడికే తెలుగు నుంచి స్ట్రెయిట్ సినిమాలు, హిందీలో భారీ సినిమాలను రిలీజ్ చేసేందుకు తడానీల తెలివైన గేమ్ ప్లాన్ ఎల్లపుడూ ఆసక్తిని కలిగిస్తుంది. తెలుగు నుంచి స్ట్రెయిట్ సినిమాలు, హిందీలో భారీ సినిమాలను రిలీజ్ చేసేందుకు తడానీల తెలివైన గేమ్ ప్లాన్ ఎల్లపుడూ ఆసక్తిని కలిగిస్తుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్ సినిమాలను వీరు ప్రణాళికా బద్ధంగా రిలీజ్ చేసి సంచలన వసూళ్లకు సహకరించారు. ఈసారి కూడా తెలుగు, హిందీ అగ్ర హీరోలు అల్లు అర్జున్, రామ్ చరణ్, కార్తీక్ ఆర్యన్ లకు తడానీలు పెద్ద సహకారం అందిస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. భూల్ భులయ్యా 2 విజయం తర్వాత కార్తీక్ ఆర్యన్, అనీస్ బాజ్మీ, భూషణ్ కుమార్ %-%భూల్ భూలయ్యా 3%-%తో ఫ్రాంచైజీని కొనసాగించడానికి మళ్లీ కలిశారు. మూడవ భాగం హారర్-కామెడీలో విద్యాబాలన్, ట్రిప్తీ డిమ్రీ, మాధురీ దీక్షిత్‌లతో కలిసి కార్తీక్ ఆర్యన్ నటించడం ఉత్కంఠ రేపుతోంది. దీపావళి 2024 వారాంతంలో ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. టీజర్ ఇటీవలే విడుదలైంది. ఒక వారంలో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పుడు భూషణ్ కుమార్ %-%భూల్ భూలయ్యా 3%-% కోసం అనిల్ తడానిని మేకర్స్ ఎంచుకున్నారని తెలిసింది. బాధితురాలికి ఆరేళ్లలో జీరో ఆఫర్ ట్రేడ్ సమాచారం మేరకు...అనిల్ తడాని భూల్ భులయా 3 కోసం దేశవ్యాప్తంగా ఎగ్జిబిటర్లతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ప్రారంభించాడు. ఈ ఏడాదిలో తడానీ కల్కి , దేవర(2024) వంటి భారీ చిత్రాలను పంపిణీ చేసారు. ఇప్పుడు భూల్ భూలయ్యా 3, పుష్ప 2, గేమ్ ఛేంజర్ సినిమాలను పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. %ూూ% ఫిల్మ్స్ ద్వారా ఇవి విడుదలవుతున్నాయి. భూల్ భూలయ్యా 3 – పుష్ప: ది రూల్ టు సింగిల్ స్క్రీన్‌లు , నాన్-నేషనల్ మల్టీప్లెక్స్ చైన్‌ల కోసం ఒక జాయింట్ వెంచర్‌ను ఆఫర్ చేసాడు. ఇది పోటీదారు రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ చిత్రం %-%సింగం ఎగైన్%-%కు పోటాపోటీగా మంచి ప్రదర్శనను పొందేలా చేస్తుంది అని తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఝు౦% – తలపతి 69 – తెలుగు రీమేకా? సరైన థియేటర్లను లాక్ చేసేందుకు అనిల్ తడాని ఎగ్జిబిటర్లతో మంతనాలు సాగిస్తున్నారు. కార్తీక్ ఆర్యన్, అల్లు అర్జున్ చిత్రాలను తెలివిగా ఎగ్జిబిట్ చేసేందుకు ఆయన పని చేస్తున్నారు. ఈ భారీ చిత్రాల కోసం సాధ్యమైనంత ఉత్తమమైన ఒప్పందాలను కుదుర్చుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. అనిల్ తడాని చాలా చిత్రాలను క్లాష్‌లో విడుదల చేశాడు.

# వరుణ్ 'మట్కా'.. నోరా ఫతేహి ఛార్జ్ ఎంతంటే?



మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా 'పలాస' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. పీరియాడిక్ డ్రామాగా రానున్న ఈ చిత్రం మట్కా పేరుతో ఇది రూపొందనుంది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ యాక్టర్, డ్యాన్సర్ నోరా ఫతేహి కూడా నటిస్తోందని ఈ మధ్య వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇది నిజమే. ఈ చిత్రంలో ఆమె నటిస్తోంది. సినిమాలోని ఓ ప్రత్యేక పాత్రలో నోరా నటించనుందట. అలాగే ఓ స్పెషల్ సాంగ్‌లో ఆమె కనిపించనుందట. తాజాగా ఈ పాట కోసం ఆమె ఎంత మొత్తంలో తీసుకుంటుందో వివరాలు బయటకు వచ్చాయి. ఈ సాంగ్ కోసం ఆమె ఏకంగా రూ.30లక్షలు రెమ్యునరేషన్ తీసుకోబోతుందని తెలిసింది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఇంకా ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి పేరు కూడా వినిపిస్తోంది. ఆ మూవీని మిస్ చేసుకోవటం మిల్కీ బ్యూటీకి ఇప్పటికీ బాధేనట ఇకపోతే ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బెల్లీ డ్యాన్స్‌కు ఈమె స్పెషాలిటీ. గతంలోనూ ఈమె పలు తెలుగు చిత్రాల్లో తన డ్యాన్స్‌తో ఆకట్టుకుంది. టెంపర్, కిక్ 2, షేర్, లోఫర్, బాహుబలి వంటి చిత్రాల్లో నటించింది. అయితే ఇందులో లోఫర్ వరుణ్ తేజ్ సినిమానే. ఇందులో నోరా ఫతేహి నొక్కే దోచేయ్ అనే స్పెషల్ సాంగ్‌లో చిందులేసింది. ఇప్పుడు మట్కా కోసం రెండో సారి వరుణ్ తేజ్‌తో కలిసి కనిపించబోతుంది. ఇంకా నోరాఫతేహి.. దర్శకుడు క్రిష్.. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'హరిహర వీరమల్లు' సినిమాలోనూ నటిస్తోంది. ఈ చిత్రంలో నోరా మహారాణి పాత్రలో కనిపించనుందట. ఔరంగా జేబు చెల్లెలు పాత్రలో ఆమె కనిపించనుందని తెలిసింది. మొదట ఆ పాత్ర కోసం జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌ను తీసుకోగా అనుకోని కారణాల వల్ల.. ఆమె స్థానంలో నోరాను తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ పాత్రకు ఆమె స్నేహితురాలిగా నటించనుంది. ప్రస్తుతం నోరా.. వరుణ్ తేజ్ మట్కాకో పాటు 100 పర్సెంట్, మడ్గాన్ ఎక్స్‌ప్రెస్, డ్యాన్సింగ్ డ్యాడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది. వెబ్‌సిరీస్ టెలివిజన్ రియాలిటీ షోస్‌లోనూ కనిపిస్తోంది. ప్రస్తుతం 'హిప్ హాప్ ఇండియా' సీజన్ 1కు జడ్జిగా వ్యవహరిస్తోంది.

# ఆ మూవీని మిస్ చేసుకోవటం మిల్కీ బ్యూటీకి ఇప్పటికీ బాధేనట



క్యాలెండర్లో ఏళ్లు గడిచిపోతున్నా.. తరగని గ్లామర్ తో ప్రేక్షకులను గిలిగింతలు పెట్టే అందం మిల్కీ బ్యూటీ సొంతం. వెండితెర మీద పద్ధతిగా ఉండే ఈ అమ్మడు.. ఈ మధ్యన ఓటీటీలో చెలరేగిపోవటం.. పర్సనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు వార్తలు రావటంతో ఇంతకాలం తెలిసిన తమన్నా సరికొత్తగా మారింది అందరికి. తాజాగా యూ నువు కావాలయ్యా పాటతో సోషల్ మీడియాను ఊపేస్తున్న తమన్నా.. చిన్నప్పటి నుంచి ఫ్యాన్ అయిన రజనీకాంత్ తో కలిసి స్టెప్పులేసే అవకాశాన్ని ఇన్నాళ్లకు సొంతం చేసుకుంది. ఓ మై గాడ్! తన సినిమా తానే చూడలేని దైన్యం!! రజనీకాంత్ సినిమాల్ని చూస్తూ పెరిగిన తనకు.. ఆయనతో సినిమాలు చేయాలని అనుకున్నా ఇప్పటివరకు సాధ్యం కాలేదన్న వెలితి ఉండేదని చెప్పేది. కనీసం ఆయన్ను కలిసి కాసేపు మాట్లాడితే చాలు అనుకున్న పరిస్థితులు ఎన్నో ఉన్నప్పటికీ.. అదీ సాధ్యం కాలేదని చెప్పిన ఆమె.. ఇప్పుడు మాత్రం ఫుల్ హ్యాపీ. ఎందుకంటే.. జైలర్ మూవీలో ఆయనతో కలిసి పని చేసే ఛాన్స్ రావటం.. కలిసి స్టెప్పులు వేసే లక్ ను తాను సొంతం చేసుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది మిల్కీ బ్యూటీ. %ూశ్రీంశీ =ఝు౦% – చిరు కోసం ఆయన బరిలోకి దిగాల్సిందే.. అయితే.. తన కెరీర్ లో తీసుకున్న నిర్ణయాల్లో ఒక్క విషయంలో మాత్రం తాను ఎప్పుడూ బాధ పడతానని చెబుతున్న ఆమె.. ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చారు. 'మిస్టర్ పర్ ఫెక్ట్ సినిమా చూసిన ప్రతిసారీ బాధ పడతాను. ఎందుకంటే.. ఆ సినిమా నాకు బాగా నచ్చింది. హీరోయిన్ గా నాకే మొదట అవకాశం ఇచ్చారు. అప్పట్లో చేతినిండా సినిమాలు ఉండటంతో ఓకే చెప్పలేకపోయా. సినిమా చూసిన తర్వాత మాత్రం ఏదోలా టైం కుదుర్చుకొని ఉంటే బాగుండేదనిపిస్తుంది. అందుకే ఆ సినిమా మిస్ అయ్యానన్న బాధ ఎప్పటికి ఉండిపోతుంది' అని చెప్పుకొచ్చింది. అనుక్షణం ఉత్కంఠ రేపే నావెల్స్ అంటే ఇష్టమని.. వాటిని చదవటం మొదలు పెడితే పూర్తి అయ్యే వరకు వదలకుండా ఉండటం అలవాటని.. ఇప్పుడు ఆ స్థానాన్ని వెబ్ సిరీస్ లు భర్తీ చేస్తున్నాయని.. అలాంటి వెబ్ సిరీస్ లను తాను చూస్తున్నట్లు చెప్పింది. తన తండ్రికి జ్యుయెలరీ షాపులు ఉన్నా.. వాటిని వేసుకోవటం ఇష్టం ఉండదన్న తమన్నా.. యాడ్స్ కోసం మాత్రం రకరకాల జ్యువెలరీని వేసుకోక తప్పట్లేదంటూ నవ్వేస్తారు.

Edited ,Printed Published & Owned by KUKKLA RAJU ,Printed at: VARNITHA PRINTING PRESS, 649/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDYDISTRICT503111. TELANGANA STATE, Published at 322/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell : 9032191112 Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net